పాలమూరులో స్వల్ప భూకంపం

- కొన్ని సెకండ్ల పాటు కంపించిన భూమి
- భయాందోళనకు గురైన ప్రజలు
- రిక్టర్ స్కేలుపై 3.0 గా నమోదు

భూప్రకంపన వల్ల వస్తు సామాగ్రి కింద పడిపోయిందని చూపిస్తున్న దాసరిపల్లి గ్రామ మహిళ

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 7 ప్రభాత వార్త: గత రెండు రోజుల కింద తెలంగాణలోని పలు జిల్లాల్లో భూకంపంతో జనాలు భయాందోళనకు గురైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా శనివారం పాలమూరులో భూకంపం ప్రకంపనలు సృష్టించింది. ఈ వార్త విన్న వెంటనే జనాలు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. వివరాల్లోకి వెళితే.. మహబూబ్నగర్ జిల్లా కౌకుంట్ల మండలం దాసరపల్లి గ్రామంలో మధ్యాహ్నంఒంటిగంట ప్రాంతంలో భూమి స్వల్పంగా కంపించినట్లు పలువురు స్థానికులు చెబుతున్నారు. తమ ఇళ్లల్లోని ప్లేట్లు ఇతర వస్తు సామాగ్రి కదలడం, పక్కకు జరగడం, కింద పడిపోవడం జరిగిందని సోషల్ మీడియాలో ఫోటోలు, వీడియోలు వైరల్ అయింది. వెంటనే కొంతమంది ఇండ్లలో నుంచి బయటకు పరుగులు తీసినట్లు స్థానికులు చెబుతున్నారు. దీంతో ఉమ్మడి పాలమూరుతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఈవార్త పెను సంచలనం రేపింది. అయితే దాసరి పల్లెలో భూమి కంపించడం వల్ల పెద్దగా ఇబ్బంది ఏమీ ఇబ్బంది జరగలేదని స్థానికులు చెబుతున్నారు. రిక్టర్ స్కేలుపై 3.0గా నమోదు అయినట్లు అధికారులు చెబుతున్నారు. ఎక్కడ కూడా ఎలాంటి ఆస్తి నష్టం కానీ, ప్రాణ నష్టం కానీ జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. భూకంపాల పరంగా తెలంగాణలో, హైదరాబాద్ అందులోనూ పాలమూరు ఎత్తులో ఉన్న ప్రాంతం అని అందుకే ఏమీ ఇబ్బంది ఉండదని అధికారులు సూచిస్తున్నారు. భూమి లోపల సుమారు 10కి.మీ. లోతుగా భూకంపం వచ్చినట్లు సెంటర్ ఫర్ నేషనల్ సిస్మాలజి అధికారులు వెల్లడించారు. దక్కన్ పీఠభూమిలో ఉండడం అందులోనూ సముద్ర మట్టానికి ఎత్తులో ఉండడంతో పాలమూరుకు ఎలాంటి ఇబ్బంది ఉండదని అధికారులు చెబుతున్నారు.

చేనేత కార్మికుల సంక్షేమానికి కృషి

- మహబూబ్‌నగర్ జిల్లా అదనపు కలెక్టర్ మోహనరావు
- చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన విజయోత్సవాలు

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మోహనరావు

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు7 ప్రభాతవార్త: చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకా లను సద్వినియోగం చేసుకోవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చేనేత,జౌళి శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన విజ యోత్సవాల సందర్భంగా చేనేత కార్మి కులతో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కలిగిం చారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు మాట్లాడుతూ దేశంలో వ్యవ సాయం తర్వాత చేనేత రంగంలో జీవనోపాధి పొందుతున్న చేనేత కార్మికులు ఎక్కువగా ఉన్నారని తెలిపారు. వస్త్రాల తయారీలో వస్తున్న అధునాతన సాంకేతిక మార్పుల కారణంగా చేనేత రంగంలో కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికి, నూతన డిజైన్‌లు, వైవిధ్యతతో వస్త్రాల తయారీతో ముందుకు పోవాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నేతన్నకు చేయూత ద్వారా చేనేత కార్మికుడు పొదుపు చేసుకున్న డబ్బుకు రెండింతలు ప్రభుత్వం వాటాగా వారి అకౌంట్లలో జమ చేస్తుందని అన్నారు. నేతన్న బీమా ద్వారా చనిపోయిన కార్మికుని కుటుంబ సభ్యులకు 5 లక్షల బీమా చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నేతన్నకు చేయూత ద్వారా 2 కోట్ల 15 లక్షల 59 వేలరూ.లు చెక్కును అందచేశారు. తొలుత సమావేశంకు హాజరైన చేనేత కార్మికులు ప్రభుత్వ పథకాల ద్వారాఏ విధంగా లబ్ధిజరిగింది వివరించారు. సమావేశంలో చేనేత కార్మికులను అదనపు కలెక్టర్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో చేనేత,జౌళి శాఖ డిప్యూటీ డైరెక్టర్ నాగలత, సహాయ సంచాలకులు బాబు,భిక్షప్ప,అభివృద్ధి అధికారి రాజేష్ బాబు,సహాయ అభివృద్ధి అధికారులు లావణ్య,విజయ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు

- నాగర్‌కర్నూలు ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్‌రెడ్డి

జిఎల్ఎస్ఆర్ మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి

బిజినేపల్లి, డిసెంబరు7 ప్రభాతవార్త: ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని బిజినేపల్లి తండాలో శనివారం మిషన్ భగీరథ ఇంట్రా డివిజన్ చేపట్టిన 20 కేఎల్ జిఎల్ఎస్ ఆర్ మిషన్ భగీరథ వాటర్‌ట్యాంక్, ఇంటింటి నల్లాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. గతంలో మారుమూల తండాలతోపాటు గ్రామాల్లో తాగునీటి కోసం పడరాని పాట్లు పడేవారు అని గుర్తు చేశారు. ఎండాకాలం, వానకాలం అనే తేడా లేకుండా నీటికోసం ఇబ్బందులు పడేవారు అని చెప్పారు. ప్రభుత్వం ప్రస్తుతం నదీజలాలను శుద్ధిచేసి ప్రజలకు త్రాగునీరు అందిస్తున్నారని అన్నారు. నియో జకవర్గంలోని ప్రతి పల్లెకూ,ప్రతి తండాకూ స్వచ్ఛమైన తాగునీరు నల్లాల ద్వారా నిరంతరాయంగా అందించడమే తన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ డీఈ కవిత, ఏఈలు మేకలమద్దిలేటి, జిలాని, తహసిల్దార్ శ్రీరాములు, ఎంపీడీవో కథలప్ప, పంచాయతీ సెక్రెటరీ మహేష్ నాయక్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ మలిశెట్టి వెంకటస్వామి కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు మిద్దె రాములు మాజీ సర్పంచులు గంగనమోని తిరుపతయ్య, అమృత్‌రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ వెంకటస్వామి, గోవింద్ నాయక్,వాల్యా నాయక్, పాత్లవత్ రాజు, పీరు నాయక్ రాము పాండు చంద్రు బాబు ఉమేష్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

సిఎం కప్ క్రీడలో వాలీబాల్ ఆడుతూ విద్యార్థి మృతి

- పామిరెడ్డి పల్లి తండాలో విషాదం
- విద్యార్థి మృతికి ప్రభుత్వం బాధ్యత వహించాలి : గిరిజన నాయకులు

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సాయి పునీత్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

వనపర్తి క్రైమ్ డిసెంబరు 7 ప్రభాత వార్త: ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో సిఎం కప్ పేరు మీద నిర్వహిస్తున్న క్రీడలలో భాగంగా వనపర్తి జిల్లా పెద్ద మందడి మండలం పామిరెడ్డిపల్లి తండాకు చెందిన సాయి పునీత్ బలిజపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. శనివారం ఉదయం పాఠశాలకు వచ్చిన సాయి పూనీత్ క్రీడలో పాల్గొన్నాడు. మధ్యాహ్నం వాలీబాల్ ఆడుతున్న క్రమంలో ఒక్కసారి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది గా మారి కింద పడిపోవడంతో వెంటనే వనపర్తి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చే ముందే చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. విద్యార్థి చనిపోయాడన్న విషయం తెలిసిన పామి రెడ్డిపల్లి తండాలో విషాదఛాయలు అలముకున్నాయి. విద్యార్థి సాయి పునీత్ మరణాన్ని చూసిన తోటి విద్యార్థిని ప్రియా ఆందోళనకు గురై అపస్మారక స్థితికి చేరుకుంది ఆమెను హుటాహుటిన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలక డగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. విద్యార్థి మృతి చెందిన విషయం తెలుసుకున్న గిరిజన సంఘం విద్యార్థి నాయకులు ముందుగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ముందు దాదాపు 2 గంటల పాటు అనంతరం రాజీవ్ చౌరస్తాలో రెండు గంటల పాటు ధర్నా కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు శివ నాయక్, జాత్రు నాయక్ మాట్లాడుతూ...రాష్ట్రములో గిరిజనుల పట్ల ప్రభుత్వం మెండి వైఖరి పద్ధతిని అవాలంబిస్తున్నదని గిరిజన విద్యార్థి చనిపోతే సంబంధిత విద్యాశాఖ అధికారులు, కలెక్టర్ ఇప్పటివరకు స్పందించకపోవడం దారుణం అన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు నిరసన కార్యక్రమాన్ని విరమించేది లేదన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేస్తూ విద్యార్థి మృతికి ప్రభుత్వం నైతిక బాధ్యత వహిస్తూ రూపాయలు 50 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. నిరసనకు మద్దతు తెలిపిన బిఆర్ఎస్,టిఆర్ఎస్వి నాయకులు గిరిజన విద్యార్థి మృతి చెందిన విషయాలు తెలుసుకు న్నబిఆర్ఎస్,బిఆర్ ఎస్వి నాయకులు ప్రభుత్వ ఆసుపత్రి చేరుకొని అక్కడి నుండి రాజీవ్ చౌక్,లో గిరిజన విద్యార్థి సంఘం నాయకులు చేస్తున్న నిరసన కార్యక్రమానికి వారు మద్దతు తెలిపారు.

విద్యార్థి ఆకస్మిక మృతి పట్ల దిగ్భ్రాంతి ని వ్యక్తం చేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి విద్యార్థి మృతి పట్ల పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున అండగా నిలబడాలని అధికారులను ఆదేశించారు.

ఆడపిల్లలు అన్నం పెట్టేవాళ్లు..

- వారిని నిర్లక్ష్యం చేయరాదు
- వసతుల కల్పనా బాధ్యత నాది
- భవిష్యత్తు బాగుకోసం కష్టపడే తత్వం అలవర్చుకోవాలి
- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మాట్లాడుతున్న మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 7 ప్రభాతవార్త: భవిష్యత్తు బాగుకోసం కష్టపడే తత్వం అలవర్చుకోవాలి అని విద్యార్థులకు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. శనివారం నాడు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో జరిగిన తల్లిదండ్రుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రెండు సంవత్సరాలు కష్టపడితే జీవితం అంతా కూడా సంతోషంగా ఉంటుందని అందుకు తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు కు తోడ్పాటు అందించడం,పిల్లల చదువు పట్ల శ్రద్ధ వహించడం బాధ్యతగా భావించాలని ఆయన చెప్పారు. మహబూబ్‌నగర్‌లోని ప్రభుత్వ కళాశాలల్లో కూడా నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, ఇక్కడ ఇంజనీరింగ్ మరియు మెడికల్ ఎంట్రెన్స్ కోసం శిక్షణ పొందుతున్న వారు ఈ సంవత్సరం 100 మంది ఉన్నారని, రానున్న సంవత్సరం రెండు వందల మంది విద్యార్థులకు శిక్షణ ఇప్పిస్తామని, వారు మంచి ర్యాంకులు సాధించి కళాశాలకు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఆడపిల్లలు మంచిగా చదువుకొనిబాగుపడితే, సమాజం అభివృద్ధి చెందుతుంది అని,ఆడపిల్లలు అంటే అన్నం పెట్టే వారని, వారిని నిర్లక్ష్యం చేయకండి అని,ఆడపిల్లలు ఎక్కడ ఉన్నా తల్లిదండ్రుల గురించి మంచి ఆలోచన చేస్తారని ఆయన చెప్పారు. పాలమూరు యూనివర్సిటీలోనే ఇంజనీరింగ్ లా కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని వచ్చే విద్యాసంవత్సరంనుంచి ఇక్కడ తరగతులను ప్రారంభించడం జరుగుతుంది అని, అలాగే ఆల్‌మదినా కళాశాలలో సైతం ఒక మైనారిటీ ఇంజనీరింగ్ కళాశాల తెచ్చుకొనే ప్రయత్నం చేస్తున్నాం అని ఆయన చెప్పారు. మహబూబ్‌నగర్‌ను ఎడ్యుకేషనల్ హబ్ గా దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలనే ఉద్దేశంతో నేను ఎమ్మెల్యే గా కృషి చేస్తున్నానని, మన మహబూబ్ నగర్ కు నవోదయ స్కూల్ కూడా సాధించామని, అలాగే మహబూబ్ నగర్ ఫస్ట్ పేరుతో మహబూబ్ నగర్ పట్టణం లోని బికెరెడ్డి కాలనీ లో సొంత నిధులతో స్కిల్ డెవలప్మెంట్ లలో ఉచితంగా శిక్షణ ఇప్పిస్తున్నామని, అక్కడ ఇచ్చే శిక్షణ వల్ల వారు వాళ్ళ కాళ్ళ మీద నిలబడితే అంతకుమించిన ఆనందం ఏమి ఉండదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కౌసర్ జహాన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

పశుసంపద అభివృద్ధికి ప్రత్యేకమైన ప్రణాళికలు

- నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

జిల్లా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న విద్యార్థిని

కల్వకుర్తి, డిసెంబరు 7 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని భ్రమరాంబిక మల్లికార్జున కళాశాలలో ఏర్పాటుచేసిన పీవీ నరసింహారావు పశు వైద్య విశ్వ విద్యాలయం, పశు వైద్య కళాశాల రాజేంద్రనగర్ ఆఖరిసంవత్సరం విద్యార్థుల ఎన్ఎస్ఎస్ క్యాంప్ ముగింపు సమావేశానికి జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బీవిఎస్సీ ఏహెచ్ కోర్స్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కోర్స్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఇప్పుడు క్షేత్ర స్థాయిలో ఎన్ఎస్ఎస్ క్యాంపులో పాల్గొనుట ద్వారా ఎంతో అనుభవాన్ని పొందారని, పశు సంపదకు పుట్టిన ఇల్లు అయినటువంటి నాగర్‌కర్నూల్ జిల్లాలో ఎన్ఎస్ఎస్ క్యాంపు నిర్వహించటం అభినందనీయమన్నారు. విద్యార్థులు పశుసంపదల పరిరక్షణకు పటిష్టమైన ప్రణాళికలతో ముందుకు రావాలని తెలియజేశారు. పాడి పరిశ్రమ రైతులకు లాభసాటిగా ఉండే విధంగా కావలసిన చర్యలను సూచించవలసిందిగా పశువైద్య విశ్వవిద్యాలయం అధ్యాపక బృందాన్ని కోరారు. ఈ ప్రాంతంలో ఉన్నటువంటి పశువులలో గోమారుల సమస్యకు పటిష్టమైన చర్యలు ద్వారా నియంత్రించడం జరుగుతుందని తెలియజేశారు. పశువులకు ఖనిజలవణ మిశ్రమాల వినియోగం కొరకు ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలియజేశారు, పునరుత్పత్తి సమస్యల పరిష్కారానికి పునరుత్పత్తి చికిత్స శిబిరాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య కళాశాల అసోసియేటెడ్ డాక్టర్ ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో సేవాభావాన్ని పెంపొందించుకోవడానికి ఎన్ఎస్ఎస్ క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. నాగర్‌కర్నూలు జిల్లాలో మొత్తం 28 గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ శిబిరాలు నిర్వహించి మొత్తం 8000 పశువులకు చికిత్సలు అందించటం జరిగిందన్నారు. వెటర్నరీ యూనివర్సిటీ డీఎస్ డాక్టర్ సతీష్ మాట్లాడుతూ విద్యార్థులకు గ్రామీణ ప్రాంతాలలో రైతులతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ చికిత్సలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరాలు విద్యార్థులకు ఇటు రైతులకు ఎంతగానో తోడ్పడ్డాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక అధికారి డాక్టర్ జి వి రమేష్ విజయ డైరీ డిడి ధనరాజ్, ఎన్ఎస్ఎస్ క్యాంప్ ఇంచార్జ్ డాక్టర్ వెంకటరమణ డాక్టర్ కెసిఎస్‌రెడ్డి డాక్టర్ లక్ష్మి డాక్టర్ విజయ్ డాక్టర్‌గోపాల్ పశుసంవర్ధకశాఖ డాక్టర్లు పీబీఎస్సీ పూర్తి చేసుకున్న మొత్తం 70 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సైనిక కుటుంబాలకు చేయూతనిద్దాం

- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి
- సాయుధ దళాల పతాక దినోత్సవం

విరాళం అందజేస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు7 ప్రభాతవార్త: దేశ సరిహద్దు రక్షణలో నిరంతరము ఎంతో బాధ్యతతో, త్యాగ నిరతితో, అంకిత భావముతో మహత్తర భూమిక నిర్వహించుచున్న సైనికుల సహాయార్థం సైనిక పతాక దినోత్సవ నిధి ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శనివారం సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సైనికులు, వారి కుటుంబాల సంక్షేమం కోసం ఉద్దేశించిన సహాయ నిధికి కలెక్టర్ విరాళం అంద చేసి సాయుధ పతాక నిధి విరాళాల సేకరణ ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ అధిక మొత్తంలో పతాక నిదికి విరాలాన్నిను సేకరించిన జిల్లాను రాష్ట్ర హోం శాఖ మంత్రి వర్యులు ద్వారా సాయుధ దళాల పతాక దినోత్సవం నాడు సత్కారం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పతాక దినోత్సవ సందర్భమున సాయుధ దళాల పతాక నిదికి ఉదారంగా తోచిన సహాయం అందించి దేశ రక్షణలో జీవితమును అంకితము చేసిన సైనికులు వారి కుటుంబాలకు సహాయం చేయుటకు సహకరించగలరని కోరారు. వివిధ కళాశాలల నుండి ఎన్.సి.సి.క్యాడేట్ లు డిసెంబర్ 7న హుండీ డబ్బాలతో మీ ముందు పతాకములు అమ్ము కార్యక్రమము నిర్వహించడం జరుగు తుందని,మీరు పతాకము స్వీకరించి, బదులుగా ఆర్థిక సహాయం హుండీ లో సమర్పించాలని ఆమె సూచించారు. ప్రతి స్టిక్కరు నామమాత్రపు విలువ రూ. 2/లుగా కారు ఫ్లాగ్ రూ. 5/లుగా నిర్ణయించినట్లు తెలిపారు. ఉదా రదాతలు, వారి విరాళం డిమాండ్ డ్రాఫ్ట్,చెక్కు రూపం న శ్రీయుత డైరెక్టర్, సైనిక్ వెల్ఫేర్, తెలంగాణ, హైదరాబాద్ 500032 పేరున చెల్లునట్లు ప్రాంతీయ సైనిక సంక్షేమఅధికారి, ఖిమహబూబ్ నగర్ కార్యాలయమునకు పంపగలరని కోరారు. ఈ పతాక దినోత్సవ సందర్భములో ఉదార సహాయము అందించిన వారికీ సెక్షన్ 80జి(5)(5), 1961 ఆదాయపు పన్ను చట్టం ప్రకారం ఆదాయపు పన్ను మినహాయింపు లభించునని తెలిపారు. కలెక్టర్ కార్యాలయం లో వివిధ శాఖల అధికారులు సిబ్బంది నుండి సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమములో "మాజీ సైనికులు వేణుగోపాల్ రెడ్డి, ఎస్.కె.వి. ప్రసాద్,రాములు, టి.రాజ వర్ధన్‌రెడ్డి, వెంకట్‌గౌడ్ ,ఎం.డి. సామ్యూల్,రహమత్ బేగ్,విదిది అధికారులు, ఎన్.సి.సి. విద్యార్థులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు బ్యాంకులు రుణాలివ్వాలి

- నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి

మాట్లాడుతున్న దిశ కమిటీ చైర్మన్, ఎంపీ డాక్టర్ మల్లు రవి, కలెక్టర్ సంతోష్, మాజీ చైర్మన్ సరిత, అదనపు కలెక్టర్‌లు, పాల్గొన్న బ్యాంకర్స్, అధికారులు

గద్వాల,డిసెంబరు7 ప్రభాతవార్త : నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించే దిశగా బ్యాంకుల ద్వారా విరివిగా రుణాలు అందించాలని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు దిశ కమిటీ చైర్మన్ డాక్టర్ మల్లు రవి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశాన్ని ఆలంపూర్ శాసనసభ్యులు విజయుడు,జిల్లాకలెక్టర్ బి.యం.సంతోష్ తో కలిసి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు మల్లు రవి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రభుత్వము నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. స్వయం ఉపాధి కొరకుబ్యాంకు రుణాల కోసం దరఖాస్తు చేసుకునే నిరుద్యోగులకు రుణాలను మంజూరు చేసి వారికి ఉపాధికి కల్పించేందుకు బ్యాంకర్లు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల కింద రుణాలను మంజూరు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరుస్తున్న పథకాలను గ్రౌండింగ్ అయ్యేలా చూడాలని బ్యాంక్ అధికారులకు సూచించారు. బ్యాంకు ఉన్నత అధికారులు రుణాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజక వర్గంలో రుణమేళాలు నిర్వహించి ఎక్కువ మందికి రుణాలు అందించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలన్నారు. ఆర్థిక సంవత్సరం ముగియడానికి గడువు సమీపిస్తున్నందున లక్ష్య సాధనలో వెనుకబడిన బ్యాంక్ ప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకొని వివిధ పథకాల క్రింద కేటాయించిన యూనిట్లు మంజూరు అయ్యేలా చూడాలని సూచించారు. ఇప్పటి వరకు ఎన్ని యూనిట్లు మంజూరు అయ్యాయి, పెండింగ్‌లో ఎన్ని ఉన్నాయో అడిగి తెలుసుకొన్నారు. జిల్లాలోని బ్యాంకులు అవసరమైన రుణాలు అందచేస్తున్నాయా? లేదా?అనే విషయా లను లీడ్ బ్యాంకు మేనేజర్ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇందులో భాగంగా జిల్లాలో నిరుద్యోగ యువతకు కేంద్ర ప్రభుత్వ పథకాలైన ముద్ర, పిఎం ఈజిపి, పీఎం విశ్వకర్మ, పీఎం స్వానిధి, ఎస్ఎంఈ పథకాల ద్వారా ఉపాధి కల్పించే విధంగా యువతకు విరివిగా రుణాలను అందించాలన్నారు. అర్హులైన వారికి రుణాలు అందించి వారికి ప్రోత్సాహం అందించాలని సూచించారు. ఈనెల 21న వనపర్తిలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా యువతకు స్వయం ఉపాధి కల్పించే దిశగా వృత్తి నైపుణ్యం, రుణ మేళా, జాబ్ మేళాలు నిర్వహించి స్వయం ఉపాధి కల్పించినట్లు తెలిపారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ రుణాలకు సంబంధించి గ్రౌండ్ చేసిన రుణాలకు బ్యాంకర్లు వెంటనే యుటిలైజేషన్ సర్టిఎకెట్ జారీ చేయాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి కేటాయించిన లక్షాల మేరకు విరివిగా రుణాలను మంజూరు చేయాలని ఆదేశించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేస్తున్న పథకాలపై శాఖల వారిగా సమీక్షించారు. ఇందులో భాగంగా వ్యవసాయ శాఖ, వైద్యశాఖ, విద్యాశాఖ, జిల్లా శిశు సంక్షేమ శాఖ, మిషన్ భగీరథ, ఎస్సీ,ఎస్టీ ,బీసీ శాఖలు, పంచాయతీ శాఖ, పౌర సరఫరాల శాఖ, మార్కెటింగ్ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, తదితర శాఖలు అమలు చేస్తున్న పథకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా విద్యా శాఖలో -మిగతా4లో..

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



ఎమ్మెల్యేగా స్థలం ఇస్తే ఎంపీగా సైనిక్ స్కూల్‌ను తీసుకువస్తా

- ఎంపీ డీకే అరుణ

మాట్లాడుతున్న ఎంపి డికె అరుణ

నారాయణపేట టౌన్, డిసెంబరు 7 ప్రభాతవార్త: ఎమ్మెల్యేగా స్థలం ఇస్తే ఎంపిగా నారాయణపేట జిల్లాకు సైనిక్ స్కూల్ తీసుకు వస్తానని పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ అన్నారు. శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనులు అమృత్ స్కీమ్ 2.వాటర్ సప్లై పథకం ప్రారంభించిన ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యేపర్ణికారెడ్డి ప్రారంభించారు. ఉన్నట్టుండి ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి నారాయణపేటకు కూడా నవోదయ మంజూరు చేయించాలని ఎంపీ డీకే అరుణను కోరిన ఎమ్మెల్యే పర్ణికారెడ్డి కోరారు. తనదైన శైలిలో ఎంపీ డీకే అరుణ ఎమ్మెల్యేగా మీరు స్థలంఇస్తే ఎంపీగా తాను నారాయణపేటకు సైనిక్ స్కూల్ తీసుకొస్తామని భరోసా ఇచ్చారు. అమృత్ వాటర్ స్కీమ్ పనులు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. అమృత్ స్కీమ్ ద్వారా రాష్ట్రం లోని అన్ని మున్సిపాలిటీలకు నిధులు ఇస్తున్నామని అందరికి మంచినీళ్లు అందించాలన్న సదుద్దేశంతో నిధులు ఇచ్చారన్నారు. 10 నెలల సమయంలో ఈ పనులు పూర్తి చేయాలన్నారు. సకాలంలో వినియోగం చేసుకోవకోకపోతే ఉపయోగం ఉండదన్నారు. అన్ని ఇళ్లకు నీళ్లు ఇవ్వబోతున్నామన్నారు. ఈ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పక పాటించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం పీఎం ఆవాజ్ యోజన కింద పెద్ద ఎత్తున ఇళ్లు రాబోతున్నాయన్నారు. ఈ దరఖాస్తులలో కడు బీదలు, వికలాంగులకు ఫస్ట్ ప్రయారిటీ ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు, నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీ ముఖ్య నాయకులు ఇరు పార్టీల కార్యకర్తలు ఉన్నారు.

పాఠశాలలో క్షుద్ర పూజల కలకలం

- భయాందోళనకు గురైన విద్యార్థులు

పోలీసులు పరిశీలిస్తున్న దృశ్యం

**వెల్దండ, డిసెంబరు 7 ప్రభాతవార్

ఘనంగా అయ్యప్పస్వామి మహాపడిపూజ

అయ్యప్పస్వామి మహాపడిపూజలో పాల్గొన్న స్వాములు

దేవరకద్ర,డిసెంబరు7 ప్రభాతవార్త: లాల్‌కోటలో వడ్ల వెంకటేష్‌చారి నారికేళిగురుస్వామి అధ్వర్యంలో అయ్యప్పస్వామి 18వ మహా పడి పూజను ఘనంగా నిర్వహించారు. స్థానిక అయ్యప్పస్వామి దేవాలయం ఆవరణలో ఈ అయ్యప్పస్వాముల పడిపూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ పూజ్యగురువు బుక్కకిట్టు గురుస్వామి,లాల్‌కోట వడ్లగోవర్ధ చారిగురుస్వామి,కరణంరాజుగురుస్వామి,ఆత్మలింగం గురుస్వామి, ఆనంద్‌చారిగురుస్వామి,లాల్‌కోట కెంగూరి అంజన్నయాదవ్‌గురుస్వామి,అయ్యప్పస్వామి ఆభర ణాల ఇంచార్జి పొనకంటి రాజారెడ్డి గురుస్వామి,గట్టుమీదినరసింహ్మరాజుగురుస్వామి, శివగౌడ్ గురుస్వామి,మున్నూరు బాల్‌రాజ్,పీకెఅంజిగురుస్వామి,సిద్దుగురుస్వామి, నరేశ్‌గురుస్వామి, ఆత్మలింగంగురుస్వామి,అయ్యప్పగురుస్వామి,శ్రీనుగురుస్వామి,సతీష్‌గురుస్వామి,మల్లేశ్‌గురుస్వామి ,బలజరాముగంటస్వామి,లాల్‌కోట అయ్య ప్పస్వామి దేవాలయం అర్చకుడు అయ్యప్పలతో పాటు అయ్యప్పసేవాసమితి సభ్యులుతదితరులు పాల్గొన్నారు.ఈ పూజనుసాంప్రదాయరీతిలో నిర్వహిం చారు.ఈ పూజలో వడ్ల లక్ష్మమ్మ,వడ్ల జయరాములు కుటుంబ సభ్యులు 18వ మహాపడిపూజ భక్తుల కు అన్నదానప్రభువులుగా వ్యవహరించారు.స్వామి వారి ధర్మశాస్త్రను వివిధ రకాల పూలతో అలంకరించి ఈ పూజకుశ్రీకారం చుట్టారు.18 పడిమెట్లను కూడ వివిద రకాల పూలతో పాటు పండ్లతోఅలంకరించిఈపూజను అషేశభక్తజనావళి తిలకిస్తుండగా,అయ్యప్పభక్తుల హరినామశ్చరణల మద్య నిర్వహించారు. అభిషేక ప్రియుడికి అభిషేకాలు.. అయ్యప్పస్వామి పూజలో తేనె,పెరుగు పంచామృతం, కుంకుమ, పసుపు,చక్కెర,పాలు ఈ విదంగా వివిద వస్తువులతో అభిషేకప్రియుడికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.దీంతో శరణుఘోషతో దేవాలయంపూజా ప్రాంతం మారుమోగి పోయింది. భక్తిపారవశ్యంతో పులకించిపోయింది. స్వామి వారి దైవగీతాలు ఆలపిస్తూ అయ్యప్ప స్వాములు పూజలో లీనమై తన్మయం చెందారు. పూజా మండపాన్ని శోభాయమానంగా అలంకరిం చారు.దీంతో భక్తులుఆధ్యాత్మిక ప్రపంచంలోకి అడుగుపెట్టిన అనుభూతిని పొందారు.పట్టణ ప్రజలు,ప్రజాప్రతినిధులు తదితరులు అధికసంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఘనంగా అయ్యప్పస్వామి ఆభరణాల ఊరేగింపు: లాల్‌కోటలో అయ్యప్పస్వామి ఆభరణాల ఊరేగింపు పవిత్ర పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ప్రతి ఏడాది ఈ అయ్యప్ప స్వాములు ఆభరణాల ఊరేగింపును అత్యంత ఘనంగా నిర్వహిస్తారు.అందులో భాగంగానే ఈ ఊరేగింపును కన్నుల పండువలా నిర్వహించారు.ఆ ఊరేగింపు వెళ్ళే మార్గంలో నిండుకుండ నీళ్ళు చల్లి గ్రామ ప్రజలు ఊరేగింపుకు ఘనస్వాగతం పలికారు.అయ్యప్పస్వాముల పై పూలు చల్లారు .గ్రామపురవీదుల గూండా ఈ ఊరేగింపు నిర్వహించారు.

మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేద్దాం

వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఉప్పరి దొడ్డెప్ప

మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఉప్పరి దొడ్డెప్ప

అలంపూర్, డిసెంబర్7 ప్రభాతవార్త: వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధికి అందరు సమన్వ యంతో కృషి చేయాలని మార్కెట్ యార్డ్ ఛైర్మన్ ఉప్పరి దొడ్డెప్ప, వైస్ ఛైర్మన్ పచ్చర్ల కుమార్ అన్నారు. శనివారం ఉండవల్లి మండల పరిధిలోని అలంపూర్ చౌరస్తా వ్యవసాయ మార్కెట్‌యార్డులో కమిటీ సమావే శం నిర్వహించారు. ఈ సమావేశంలో సీసీఐ పత్తి కొనుగోలు, ఇతర పలు అంశాల గురించి అధికారులు, డైరెక్టర్లతో కలిసివారు చర్చించారు.ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ మార్కెట్ యార్డులో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నిర్లక్ష్యం విడనాడాలని పత్తి కొనుగోలు చేసేందుకు సీసీఐ కేంద్రానికి వచ్చే రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. అనంతరం సెక్రెటరీ ఎల్లస్వామి మాట్లాడుతూ. ఇప్పటివరకు వెయ్యిమంది రైతుల దగ్గర పత్తిని కొనుగోలు చేశామని దాదాపు రూ.23 కోట్ల 65 లక్షల 83 వేల రైతులకు చెల్లించామని ఇంకా 73మంది రైతులకు డబ్బులు చెల్లించాల్సి వుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు చిన్నికృష్ణయ్య నాయుడు, రుక్మానందరెడ్డి, నాగరాజు, మస్తాన్, శ్రీకాంత్, హమీద్, సులోచనమ్మ తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్రలో వాసవీమాత పల్లకిసేవ

దేవరకద్ర,డిసెంబరు7 ప్రభాతవార్త: దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం రాత్రి అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహిం చారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.అలాగే అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తులు హరినామశ్చరణల మద్య ఈ సేవ ముందుకు కదిలింది. అనం తరం అమ్మవారికి అర్చకుడు హరిశంకరశర్మ అధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు తదితర పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వాసవిమాత అమ్మవారు భక్తులకు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.అమ్మవారికి అభిషేకం నిర్వహించారు.

ఘనంగా కుంకుమార్చన: దేవస్థానంలో శ్రీచక్రాలతో అమ్మవారికికుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలితా సహస్రనామపారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహిం చారు. పంచామృ తాలతో అమ్మవారికి ప్రత్యేక అభిషేక పూజ నిర్వహించారు. మహామంగళ హారతి,ప్రసాదవితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షుడు కల్వకన్నయ్యశెట్టి,మహిళాసంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజులరాణీ, జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు గుద్దేటి చంద్రయ్యలతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

వాస్తు పూజలో మాజీ ఎమ్మెల్యే

దేవరకద్ర, డిసెంబరు 7 ప్రభాతవార్త : దేవరకద్ర మండలంలో శనివారం జరిగిన పలు గృహప్రవేశ వాస్తు పూజ కార్యక్రమాలలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవరకద్రలో నూతనంగా నిర్మించిన రవి బాబు గృహప్రవేశ వాస్తు పూజ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాల్గొని పూజలు చేశారు. అలాగే పెద్దరాజ మూర్ గ్రామంలో కూడా లింగం గౌడ్ నూతన గృహప్రవేశ వాస్తు పూజ కార్యక్రమంలో కూడా మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జెట్టి నరసింహారెడ్డి, మాజీ అధ్యక్షుడు కురువ కెంగూరి శ్రీకాంత్ యాదవ్, దేవరకద్ర పిఎసిఎస్ చైర్మన్ దోకూర్ నరేందర్ రెడ్డి, నాయకులు దొబ్బలి ఆంజనేయులు, ఉప్పరి సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ బుక్‌ఆఫ్ రికార్డ్‌లో ఉప్పునుంతల వాసికి చోటు

ఐబిఆర్ అచీవర్ అవార్డు అందుకున్న ఉప్పునుంతల వాసి మల్లేష్

ఉప్పునుంతల, డిసెంబరు 7 ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఉప్పునుంతల బీసీ కాలనీకి చెందిన మేడమోని మల్లేష్ కు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో బెస్ట్ అచీవర్‌గా చోటు లభించింది. ఈ మేరకు గత మాసంలో దేశ రాజధాని 2024 ఢిల్లీలో బెస్ట్ చివరి అవార్డు దక్కినట్లు మల్లేష్ తెలిపారు. తెలంగాణలో సర్టిఫైడ్ ట్రైనర్ మరియు మోటివేషనల్ స్పీకర్‌గా ఖిఐబిఆర్ అచీవర్‌ఖి గా మల్లేష్ గుర్తింపు పొందారు .అనేక పాఠశాలల్లో ప్రేరణాత్మక, ఓరియంటేషన్ సెషన్‌లను విజయవంతంగా నిర్వహించడం తో నవంబర్ 6న 3 అవార్డులను పొందడం విశేషం గత కొన్ని సంవత్సరాలుగా విద్యారంగంలో విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు మెళకువలను నేర్పించినట్లు ఆయన చెప్పారు. చాలా పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొన్న సమస్యలను పరిష్కారానికి ప్రేరణ తరగతులను నిర్వహించి నట్లు చెప్పారు. జీవితంలో ఒత్తిడిని తట్టుకుని ఎలా అధిగమించాలో తన ప్రేరణ తరగతులతో వివరించినట్లు ఆయన చెప్పారు. క్షణికావేశంలో జరిగే ఆత్మహత్యల నివారణకు తనవంతు కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు. బెస్ట్ అచీవర్ అవార్డు దక్కడం పట్ల గ్రామస్తులు మల్లేష్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

ఘనంగా చిట్టెం దంపతుల వివాహ మహోత్సవ వేడుకలు

ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

మక్తల్ టౌన్, డిసెంబరు7 ప్రభాతవార్త: మాజీ శాసనస భ్యుడు చిట్టెం రామ్మోహన్ రెడ్డి చిట్టెం సుచరిత దంపతుల వివాహ మహోత్సవ వేడుక లను శనివారం నాడు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వ హించారు ఉదయము స్థానిక శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో వారి దాంపత్య జీవితం ఎల్లకాలం కళకళలాడి నిండు నూరేళ్లు వర్ధిల్లాలని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిట్టెం రామ్మోహన్‌రెడ్డి స్వగృహంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహగౌడ్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జుట్ల చిన్న హనుమంతు మక్తల్ మున్సిపల్ కౌన్సిలర్లు అన్వర్ హుస్సేన్ మొగిలిఅప్ప జగ్గలి రాములు మాగానూరు మండల అధ్యక్షుడు ఎల్లారెడ్డి, మాజీ సర్పంచి హుస్సేన్‌ప్ప,టిఆర్ఎస్ పార్టీ నాయకులు వన్నెకారి రాజు, జుట్ల సాగర్, పురుషోత్తంగౌడ్, ఈశ్వర్ యాదవ్, బండారి ఆనంద్, ఎండి సాదిక్, బాల్చాదు రాజు, సుతారి రవి, అక్రమ్, రాఘవేందర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

◆ దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి

విద్యార్థులకు యూనిఫామ్‌లను అందజేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర, డిసెంబరు 7 ప్రభాతవార్త: ప్రైవేట్ పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందించడానికి ప్రభుత్వం సాయశ క్తులకు కృషి చేస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. దేవరకద్ర మండలం చౌదర్ పల్లి లో శనివారం అంగన్ వాడి కేంద్రాల్లో విద్యార్థులకు యూనిఫాంలు అందజేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రసంగించారు. అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పిల్లలకు పౌష్టికా హారంతో పాటు ఉచిత విద్యను అందించేందుకు ప్రభుత్వం కొత్త ప్రణాళికలు రూపొందించిందన్నారు.మూడు నుంచి ఆరేళ్లలోపు విద్యార్థులకు సైతం యూనిఫామ్‌లు అందించాలని ప్రజా ప్రభు త్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. అంగన్వాడి టీచర్లకు దశలవారీగా శిక్షణఇవ్వడం జరుగుతుందన్నారు. యూనిఫామ్ కుట్టించే బాధ్యతను మహిళా సంఘాలకు అప్పగించడం జరిగింద న్నారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనంగాస్వాగతం పలికారు.ఈకార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకు లు,అధికారులు, విద్యార్థులు,గ్రామ పెద్దలుతదితరులు పాల్గొన్నారు.

చెరుకు రైతుల పాదయాత్రకు భారీగా తరలిరావాలి

కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే రాజన్న

అమరచింత డిసెంబరు 7 ప్రభాతవార్త : చెరుకు రైతులకు మద్దతు ధర 4250 రూపాయలు ఇవ్వాలని కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే రాజన్న డిమాండ్ చేశారు. శనివారం అమరచింత మండలంలోని మస్తీపూర్ చంద్రగడ్ ,కృష్ణంపల్లి ,మిట్ట నందిమల్ల గ్రామాలలోచెరుకు రైతులు సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెరుకు రైతులకు కృష్ణవేణి షుగర్ ఫ్యాక్టరీ యజమాన్యం చెరుకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించకపోవడం వల్లచెరుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో వరి రైతులకు క్వింటాలకు 500 బోనాస్ తరహాలో చెరుకు రైతులకు టన్నుకు 1000 రూపాయలు ప్రభుత్వం బోనాస్ ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే కృష్ణవేణి షుగర్ ఫ్యాక్టరీలో స్థానికే తరులు ఉద్యోగాలు పొందుతున్నారని కృష్ణవేణి ఫ్యాక్టరీ యాజమాన్యం స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. చెరుకు రైతులకు వ్యవసాయ పరికరాలు ప్రభుత్వం సబ్సిడీ ద్వారా ఇవ్వాలని అలాగే చెరుకు రవాణా సమయంలో ఆర్టిఓ పోలీసుల నుండి ఇబ్బందులను తొలగించాలని ఆయన అన్నారు. చెరుకు రైతుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 9 తేదీన కొత్తకోట నుండి వన పర్తి కలెక్టర్ కార్యాలయం వరకు చెరుకు రైతులు పాదయాత్ర నిర్వహిస్తున్నామని ఉమ్మడి జిల్లా చెరుకు రైతులు భారీగా తరలి రావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిరవి,చంద్రసేనారెడ్డి,బిరాజు,బాలచంద్రారెడ్డి ,మోహన్ ,రాజేందర్, నరసింహ ,గోవర్ధన్ ,సహదేవులు ,పి రవి ,నల్లారెడ్డి, భీమ్ రెడ్డి,బాలారెడ్డి, చిరంజీవి ,రాము ,కురుమారెడ్డి ,చిన్నయ్య ,మాసన్న,పాల్గొన్నారు.

ఎస్ఎన్ఎస్ కంపెనీపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎన్ఎస్ కంపెనీ కాలుష్యం. కలుషిత నీటిని అరికట్టాలని తహసీల్దార్‌కు 6 గ్రామాల ప్రజలు ఫిర్యాదు

ఎస్ఎన్ఎస్ కంపె పై చర్యలు తీసుకోవాలని తాహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న నాయకులు, ప్రజలు

ఇటిక్యాల, డిసెంబరు7 ప్రభాతవార్త: మండల పరిధిలోని జింకల పల్లి గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన ఎస్ఎన్ఎస్ కంపెనీ వల్ల వాయు కాలుష్యం పంట పొలాలలోకి కలుషిత నీటి విడుదలను అరికట్టాలని. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఎస్.ఎన్.ఎస్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని శనివారం ఎర్రవల్లి మండలం తహసిల్దార్ నరేష్ కు మాజీ ప్రజా ప్రతినిధులు. 6 గ్రామాల ప్రజలు కలిసి ఫిర్యాదు చేశారు. ఎస్ఎన్ఎస్ కంపెనీ వల్ల వాయు కాలుష్యం. సమీప పంట పొలాలలోకి కలుషిత నీటిని విడుదల చేస్తుండడంతో లచ్చమ్మ చెరువు. షేక్‌పల్లి వాగు ద్వారా కృష్ణా నది లోకి. కలుషిత నీరు వెళ్తుందని. అలాగే కంపెనీ పక్కన సాగు చేసిన పంట పొలాలలోకి కూడా కలుషితనీరు చేరి భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని డిమాండ్‌చేస్తూ శేకుపల్లి. కొండేరు, జింక లపల్లి, దువాసిపల్లి, వీరాపురం, పూటన్ దొడ్డి, మునగాల, గ్రామా ల నుంచి దాదాపు 200 మంది ప్రజలు మరియు మాజీ ప్రజాప్రతి నిధులు కలిసి ఎర్రవల్లి మండల తహసీల్దార్ నరేష్ కు లిఖితపూ ర్వకంగా పిర్యాదుచేయడంజరిగింది. ఫిర్యాదులోతాగేనీటిని, పంట పొలాలను,పీల్చేగాలిని విషపూరితం చేస్తూ పశువులు గొర్రెలు, చేపలు మృతి చెందుతుండగా జాతీయ రహదారిపై ప్రయాణించే ప్రయాణికులు సైతం వాయు కాలుష్యం పీల్చుకుంటూ ప్రయాణి స్తున్నారని వీటి నివారణకు చర్యలు తీసుకోవాలనిఎన్నోసార్లు చెప్పిన యాజమాన్యం చర్యలు తీసుకోవడం లేదని. అధికారులు విచారించి కంపెనీపైకఠిన చర్యలు తీసుకోవాలని వారు పిర్యాదులో పేర్కొ న్నారు. అలాగే పర్యావరణ పరిరక్షణ చట్టాన్ని, నదీజలాల కాలుష్య నియంత్రణ చట్టాన్ని యధేచ్ఛగా కాలరాస్తున్న ఎస్ఎన్ఎస్ కంపెనీని శాశ్వతంగా మూసివేయాలని వారు కోరారు ఫిర్యాదులో వివరిం చారు. ఇదే విషయమై తాసిల్దార్ నరేష్ ను వివరణ కోరగా వారం క్రితం జిల్లా కలెక్టర్ బి .ఎం. సంతోష్ ఆదేశాల మేరకు ఎస్ఎన్ఎస్ కంపెనీ దగ్గరికి విచారణ కోసం వెళితే కంపెనీ యాజమాన్యం 10 నిమిషాలు ఎవరు పట్టించుకోకుండా లోపలికి వెళ్లేందుకు గేట్ కూడా తీయకుండా నిర్లక్ష్యం చేశారని తహసీల్దార్ వివరించారు.ప్రజలు ఇచ్చిన ఫిర్యాదును జిల్లా కలెక్టర్‌కు పంపు తున్నట్లు అలాగే తన నివేదిక కూడా ఉన్నతాధికారులకు పంపుతు న్నట్లు తాసిల్దార్ నరేష్ ప్రభాతవార్తకు వివరించారు. ఈ కార్యక్ర మంలో శేకుపల్లి మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి,మాజీ ఎంపీపీభర్త శ్రీధర్‌రెడ్డి, భీమేశ్వర్‌రెడ్డి, కొండేరు మాజీ సర్పంచ్ వీరన్న, ఎంపిటిసి వీరన్న, ఈశ్వర్ రెడ్డి, వీరుబాబు,శేషు, సుధాకర్‌రెడ్డి, బండి గోవింద్, కాంతరెడ్డి, సంజీవ నాయుడు, రవి,ఉప్పరివెంకటన్న,మదిలేటి, బీచుపల్లి కుమార్, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడలు ప్రారంభం

సీఎం కప్ పోటీలు ప్రారంభిస్తున్న దృశ్యం

మక్తల్, డిసెంబరు 7 ప్రభాతవార్త: మక్తల్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం సీఎం కప్ క్రీడా పోటీలను ఎంపీ డీవో రమేష్, ఎంఈఓ అనిల్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడల్లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులను వారు పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు. విద్యార్థి దశ నుంచే క్రీడల పట్ల ప్రతి ఒక్కరు ఆసక్తిని కలిగి ఉండడంతో పాటు క్రీడల్లో మెలకువలను నేర్చుకుని రాణించాలని వారు ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో జిహెచ్ఎం వెంకటయ్యగౌడ్, పిఎస్ హెచ్ఎంరమేష్, పిడి బి.రూప, ఉపాధ్యాయులు ఎల్లప్ప, నరేష్, లక్ష్మికాంత్ గ్రామస్తులు కృష్ణయ్య గౌడ్, చిన్న తాయప్ప, భీమేష్, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్ర, డిసెంబరు 7 ప్రభాతవార్త : కౌకుంట్ల మండలం పేరూరులో శనివారం సీఎం కప్ 2024 ను టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొత్త అరవింద్ కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే జిహ మధు సూదన్ రెడ్డి ఆదేశానుసారం 2024 కప్ ను ప్రారంభించారు. రాష్ట్రంలో ప్రజాపాలన విజయవత్సవాల్లో భాగంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వ ర్యంలో సీఎం కప్ 2024ను ప్రభుత్వం గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహిస్తుంది. అందులో భాగంగానే పేరూర్ జిల్లా పరిష త్ ఉన్నత పాఠశాల ఆవరణలో సీఎం కప్ 2024 ను ప్రారంభించారు. ఇట్టి ప్రారంభోత్సవ కార్యక్రమానికి అరవింద్ కుమార్ రెడ్డి హాజరై ప్రసం గించారు. ప్రభుత్వం గ్రామస్థాయి నుంచి మండల స్థాయికి మరియు జిల్లాస్థాయికి ఆట పోటీలు నిర్వహించి వారి నైపుణ్యాలను వెలికి తీసి రాష్ట్రస్థాయిలో కూడానిర్వహిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిఅశోక్, ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యా యులు శ్రీనివాస్‌రెడ్డి, డిఏవి పాఠశాల ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్‌సి శ్రీనివాస్ సాగర్,బండారు శ్రీనివాస్ యాదవ్, కృష్ణారెడ్డి,నాగిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, చంద్రారెడ్డి, ఆవుల తిరుపతిగౌడ్, శ్రీనివాసులు, సత్యనారాయణ, వెంకటేష్‌లతోపాటు యువ నాయకులు రమేష్‌గౌడ్, చమన్ల సూర్యనారాయణల శ్రీనివాస్, నరసింహ గౌడ్, ఆవుల అరుణ్ కుమార్, చంద్ర ప్రసాద్, భాను పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

ఛలో హైదరాబాద్‌కు తరలిరండి

మక్తల్, డిసెంబరు7 ప్రభాతవార్త: వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వ ర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో విశేషమైన సేవలందిస్తున్న ఆశా కార్యకర్తలకు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 10న చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి మక్తల్ పరిసర ప్రాంతాల్లోని ఆశా కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతంచేయాలని సిఐటియు జిల్లాఅధ్యక్షుడు వెంక ట్రాంరెడ్డి, కార్యదర్శి బలరాం పిలుపునిచ్చారు. శనివారం మక్తల్ పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న లెప్రసీ సర్వే, పల్స్ పోలియో బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆశా కార్యకర్తలకు కనీస వేతనంగా రూ.18 వేలను అందించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలోసిఐటియు జిల్లా నేతలు పుంజనూరు ఆంజనేయులు, గోవిందరాజు పాల్గొన్నారు.

చిన్నారులకు యూనిఫామ్‌ల పంపిణీ

ఇటిక్యాల, డిసెంబరు7 ప్రభాతవార్త: అల్లంపూర్ నియోజక వర్గంలోని ఉండవెల్లి మండల పరిధిలోని శనివారం పుల్లూ రు గ్రామంలోని అంగన వాడి కేంద్రంలో చదువు కుంటు న్న చిన్నారులకు అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు సిడిపిఓ, అంగన్వాడి టీచర్లతో కలిసి యూనిఫామ్‌లు ఇతర పరికరా లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ ప్రభుత్వంఅంగన్వాడి కేంద్రం ద్వారా బలమైన పౌష్టికాహారం అందిస్తుందని గ్రామంలోని కిశోర బాలికలు, గర్భిణీ స్త్రీలు,బాలింతలు అంగన్వాడి కేంద్రం కు వచ్చే పిల్లలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ సుజాత, అంగ న్వాడి టీచర్లు, నాయకులు పరమేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

మక్తల్, డిసెంబరు7 ప్రభాతవార్త: ఇటీవల నారాయణపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మరికల్ పట్టణంలో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ ఎంపికలలో మక్తల్ మండలం సంగం బండ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థిని శివమణి పాల్గొని, అస మాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ చంద్రకళ, కోచ్, విశ్రాంత పిఈటి బి.గోపాలం తెలిపారు. ఈనెల 8నుండి 10 వరకు హైద రాబాద్ నగరంలోని ఎల్బి స్టేడియంలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో శివమణి పాల్గొంటుందని వారు తెలిపారు. ఈ సంద ర్భంగా శనివారం పాఠశాల ఆవరణలో శివమణిని పాఠశాల ప్రిన్సిపల్ చంద్రకళ, కోచ్ బి.గోపాలం, పీఈటీలు వేదవతి, శ్రీలత,ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు.

చిన్న రాజమూర్ జాతర ఆహ్వాన పత్రికను విడుదల చేసిన ఎమ్మెల్యే

దేవరకద్ర, డిసెంబరు 7 ప్రభాతవార్త: దేవరకద్ర మండలం చిన్న రాజమూరు శ్రీఆంజనేయస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల ఆహ్వాన పోస్టర్‌ను శనివారం దేవరకద్రఎమ్మెల్యే జి. మధు సూదన్‌రెడ్డి ఆవిష్కరించారు.ఈనెల 13 నుండి స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి.ఈ సందర్భంగా జాతర పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ రాఘవేందర్‌చారి తో పాటు దేవస్థానం కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ యువకులు తదితరు పాల్గొన్నారు.

కోయిల్‌సాగర్‌లో సీఎం కప్ 2024 ప్రారంభం

దేవరకద్ర, డిసెంబరు7 ప్రభాతవార్త: దేవరకద్ర మండలం కోయిల్‌సాగర్‌లో సీఎం కప్ 2024ను గ్రామ యువజన కాంగ్రెస్ నాయకుడు చందు గౌడ్ ప్రారంభించారు. ఈనెల 8 వరకు ఈ క్రీడా పోటీలను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశా ల విద్యార్థులతో పాటు గ్రామ పెద్దలు గోలమోని విజయ్, మాధ వులు, ఎరుకల ఆ

విద్యార్థినులకు ప్రతిభా పట్టాల ప్రదానం

జిల్లా అదనపు కలెక్టర్ మోహన్‌రావు చేతుల మీదుగా పట్టా అందుకుంటున్న కొత్తమొల్గర జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని బషీరా బేగం

భూత్పూర్,డిసెంబరు7,ప్రభాతవార్త: జాతీయ స్థాయిలో మూడు, ఆరు, తొమ్మిదో తరగతుల విద్యార్థిని, విద్యార్థులకు మూడు దశలలో నిర్వహించిన నేష్నల్ అచ్యూవ్‌మెంట్ సర్వే(నాస్)లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన,వక్తృత్వ పోటీ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన భూత్పూర్ మండలానికి చెందిన ఆరుగురు విద్యార్థినులకు జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ మోహన్‌రావు శనివారం కలెక్టరేట్‌లో పట్టాలు ప్రదానం చేశారు. వ్యాస రచన పోటీ పరీక్షలో విజేతలుగా నిలిచిన భూత్పూర్ మండలం కరివెన జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థినియు మౌనిక, కొత్తమొల్గర జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివే బఽరాబేగం, కేజీబీవీలో పదో తరగతి చదివే కవితలు విజేతలుగా నిలువగా,వక్తృత్వ పోటీ పరీక్షలో ఎంజెపీటీ భూత్పూర్‌లో పదో తరగతి చదివే ఎ వైష్ణవి,కె వైష్ణవిలతో పాటు కేజీబీవీలో పదో తరగతి చదివే సునీతలకు జిల్లా అదనపు రెవెన్యూకలెక్టర్ మోహన్‌రావు భూత్పూర్ మండ లానికి చెందిన ఆరుగురు విద్యార్థినులకు శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రత్యేక సన్మాన కార్య క్రమంలో ప్రతిభా పట్టాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ ఇక్రమ్‌తో పాటు కొత్తమొల్గర పాఠశాల హెచ్ఎం మంజుల,ఉపాధ్యాయుడు మధుబాబు పాల్గొన్నారు.

అమరవాయిలో వీధిలైట్లను ప్రారంభించిన గొంగళ్ళ రంజిత్ కుమార్

మల్దకల్ డిసెంబరు7 ప్రభాతవార్త: మల్దకల్ మండలము అమరవాయి గ్రామంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో హైదరాబాదులోని స్ట్రీట్ కాజ్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో మల్దకల్ మండలం అమరవాయి గ్రామములో ఏర్పాటు చేసిన వీధిలైట్లను గొంగళ్ల రంజిత్ కుమార్ ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నడిగడ్డ హక్కుల పోరాట సమితి మొదటి నుంచి బాధ్యతతో ప్రజా అభివృద్ధి,సంక్షేమం కోసం కృషి చేస్తుందని తమ వంతు బాధ్యతగా గ్రామాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేయడమే గాక అనేక ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలను కల్పించా మని రాబోయే రోజుల్లో కూడా నడిగడ్డ హక్కుల పోరాట సమితి ప్రజా సంక్షేమం కోసం పాటుపడటంలో ముందు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి కన్వీనర్ బుచ్చిబాబు,మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు,జిల్లా కార్యదర్శి లవన్న లతో పాటు గ్రామ నాయకులు మీసాల కిష్టన్న బీసన్న, లక్ష్మన్న,హెచ్.లక్ష్మన్న, హెచ్ గోకారి,హెచ్.మల్దకల్, హెచ్. నారాయణ,తెలుగు బీసన్న వడ్డే మల్దకల్,వడ్డే రాజు,చాకలి వెంకటేశు,బి.నరేష్ దౌలత్ లతో పాటునడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు,ప్రేమ్ రాజ్,ఉప్పరి కృష్ణ,రాముడు లక్ష్మన్న,కెపి రామకృష్ణ, లక్ష్మన్న,బలిజరాజు,కృష్ణ, లక్ష్మన్న,ఆశన్న,భూపతి, రమేశ్,అమరేష్,గొర్ల తిమ్మప్ప తదితరులతో పాటు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

అమరచింత డిసెంబరు 7 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పాం శాలలో పనిచేస్తున్న మధ్యాహ్నం భోజన కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని తెలంగాణ ప్రగతిశీల మధ్యా హ్న భోజన పథకం వర్కర్స్ యూని యన్ రాష్ట్ర కార్యదర్శి, ప్రసాద్ డిమాండ్ చేశారు. శనివారం టియుసిఐ ఆధ్వర్యంలో అమరచింత మండల ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం ఇస్తామని హామీ ఇచ్చిన ఇప్పటివరకు అమలు చేయడం లేదని ఆయన అన్నారు. అలాగే మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు బిల్లులు ఇవ్వాలని విద్యార్థులకు అందిస్తున్న గుడ్లను ప్రభుత్వమే నాణ్యమైన పౌష్టికాహారాన్ని సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు నాణ్యమైన బియ్యంతో పాటు కార్మి కులకు డ్రెస్ కోడ్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్క రించుకుంటే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని ఆయన తెలిపారు. అనంతరం మధ్యాహ్నం భోజన కార్మికులు విద్యాధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా కోశాధికారి రాజు,గోవిందమ్మ, రంగన్న, సుదర్శన్, సంధ్య, నాగమణి, రాణమ్మ, లక్ష్మమ్మ,ఆశమ్మ, సుజాత,నిర్మల,రాజమ్మ,పద్మ, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి : డీఈఓ

మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 7 ప్రభాతవార్త: విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిం చాలని మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్‌కుమార్ ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్‌కుమార్ సమగ్ర శిక్ష సీఎంవో బాలుయాదవ్ బైకాని తో పాటు వెన్నాచేడ్ గర్ల్స్ హాస్టల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల, మహమ్మదాబాద్ కస్తూర్బా గాంధీ విద్యాలయాలను సందర్శించారు. ఆయా పాఠశాలల్లో వంటగదిని సామాన్లు భద్రపరచు గదిని పాఠశాలలో అమలు పరుస్తున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ఆహారంలో నాణ్యత పాటించకపోతే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటీవల పలుపాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్న నేపథ్యంలో అధికారులు మొమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా డీఈవో ఇతర జిల్లా శాఖ అధికారులతో కలిసి తనిఖీలు నిరంతరంగా కొనసాగిస్తున్నారు.

ధ్వజస్తంభానికి బీఆర్ఎస్ నేత సరోజ్‌రెడ్డి విరాళం

భూత్పూర్,డిసెంబరు 7,ప్రభాతవార్త : భూత్పూర్ పట్టణంలో గత రెండ్రోజులుగా ఎంతో ఘనంగా జరుగుతున్న గ్రామ దేవతల విగ్రహాల ప్రతిష్ట,ధ్వజ స్తంభారోహణ కార్యక్రమాలకు తమ వంతు సహాయంగా విరాళాలు అందించేందుకు దాతలు ముందుకు వస్తు న్నారు.ఈ క్రమంలో శ్రీఅంజనేయస్వామి,శ్రీమునిరంగస్వామి ఆలయాల వద్ద ధ్వజస్తంభాల ఏర్పాటుకు తమ వంతు సహాయంగా భూత్పూర్ మండలం శేర్పల్లి(హెచ్)కి చెందిన వైస్సార్‌సీపీ జిల్లా మాజీ అధ్యక్షుడు,ప్రస్తుత బీఆర్ఎస్ నాయకుడు మందాడి సరోజ్‌రెడ్డి తన వంతు సహాయంగా రు.50,116లను మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్,సత్తూర్ నారాయణగౌడ్.సత్తూర్ అశోక్‌గౌడ్, గొడుగు వెంకటరాజులకు అందించారు.అంతకు ముందు శ్రీమునిరంగస్వామి ఆలయం వద్ద ధ్వజ స్తంభ ఏర్పాటు కోసం తన సహాయంగా భూత్పూర్‌మండలం పాతమొల్గర గ్రామానికి చెందిన కె మల్లారెడ్డి,ఎ శ్యాంసుందం రెడ్డిలు రు.1,20లక్షలు అందజేశారు.గ్రామదేవతలు,అంజనేయస్వామి,మునిరంగస్వామి ఆలయాల వద్ద నూతనంగా ప్రతిష్టించే ధ్వజస్తంభాలకు ఆర్థిక సహాయం,విరాళాలు అందించిన మందాడి సరోజ్‌రెడ్డి,కె మల్లారెడ్డి,ఎ శ్యాంసుందర్‌రెడ్డిలను పలువురు ప్రశంసించారు.

యువజన నాయకులకు సన్మానం చేసిన ఎమ్మెల్యే

కృష్ణ, డిసెంబరు 7 ప్రభాతవార్త : కృష్ణ మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షులుగా ఎన్నికైన షేక్ సర్పరాజ్, మాగనూరు మండల అధ్యక్షులుగా ఎన్నికైన దండు ఆనంద్ శాలువాతో సన్మానించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి. అనంతరం స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వాకిటి మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని, ప్రజల సమస్యలు తెలుసుకోవాలని, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని నూతనంగా ఎన్నికైన అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మండల అధ్యక్షులు రాజప్ప గౌడ, మండల యువజన కాంగ్రెస్ నాయకులు పల్లె సురేష్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాలికల విద్యా నిలయాన్ని పరిశీలించిన విద్యాధికారి

కృష్ణ, డిసెంబరు7 ప్రభాతవార్త: మండలంలో కస్తూర్బాగాంధీ బాలికల విద్యానిలయాన్ని శనివారం మండల విద్యాశాఖ అధికారి నిజాముద్దీన్ పరిశీలించారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు విద్యనిలయాన్ని సందర్శించి పాఠశాల గదులను వంట గదులను మధ్యాహ్న భోజనాన్ని పరిశీ లించారు, నిర్వాహకులకు తగు సూచనలు చేశారు. వంట గదులను పరిశుభ్రంగా ఉంచుకోవడమే గాక వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యమని తెలిపారు, విద్యార్థినీయులకు నాణ్యమైన విద్యతోపాటు పోషకాంశాలతో కూడిన భోజనాన్ని అందించడం ముఖ్యమని ఆయన పేర్కొన్నారు, విద్యార్థులకు భోజనాన్ని వండించక ముందు ఉపాధ్యాయులు భోజనాలను తిని పరిశీలించాలని సూచించారు. కార్యక్రమంలో విద్యానిలయ ప్రత్యేకఅధికారిణి షాలిని,ఉపాధ్యాయులు,వంట సిబ్బందిలు ఉన్నారు.

తహసీల్దార్‌కు అయ్యప్ప స్వాముల వినతి

నారాయణపేట టౌన్, డిసెంబరు7 ప్రభాతవార్త: స్థానిక సత్యనారాయణ స్వామి మందిరం పక్కన వెలసిన అయ్యప్ప స్వామి ఆలయానికి వెళ్లేందుకు రోడ్డు సరిగా లేదని మరమత్తు పనులు వెంటనే చేపట్టాలని శనివారం అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు కాకర్ల భీమయ్య ఆధ్వర్యంలో స్థానిక అయ్యప్ప స్వాములు తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అయ్యప్ప స్వాములు తహసిల్దార్ తో మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆలయం వెలసిన నాటినుండి నేటి వరకు రోడ్డుసరిగా లేదని రాత్రివేళలోస్వాములు ఆలయానికి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టి రోడ్డు పనులను చేయాలన్నారు.అంతేకాక వల్లంపల్లి గ్రామానికి వెళ్లేందుకు కూడా గ్రామ ప్రజలు వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని దీనిని దృష్టిలో ఉంచుకొని అధికారులు వెంటనే రోడ్డు పనులు చేపట్టాలని వారు కోరారు. వినతిపత్రం అందజేశారు. విషయంపై స్పందించిన తాసిల్దార్ రోడ్లు పరిశీలించి మరమత్తు పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు కాకర్ల భీమయ్య తెలిపారు. వినతిపత్రం అందించిన వారిలో అయ్యప్ప స్వాముల తో పాటు తదితరులు ఉన్నారు.

భూత్పూర్‌లో కొనసాగుతున్న గ్రామోత్సవాలు

- ఘనంగా స్వామి,అమ్మవార్లకు హోమాలు
- నవధాన్యాలు, మంగళహారతులతో పోచమ్మకు మహిళల భారీ ఊరేగింపు

ప్రత్యేక హోమం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ దంపతులు

భూత్పూర్,డిసెంబరు 7, ప్రభాతవార్త: భూత్పూర్‌లో గ్రామదేవతల ఆరాధనోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్స వాల్లో రెండో రోజైన శనివారం పోచమ్మ,మైసమ్మ,కర్రెమ్మలకు మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో భక్తులు ఘనంగా హోమాలు నిర్వహించారు.వేదమూర్తులైన బ్రాహ్మణోత్తము లచే వేద మంత్రోచ్చరణలతో మహా చండీ హోమం జరిగింది. గ్రామదేవత పట్టణానికి వేలాది మంది మహిళలు మంగళహారతులు, నవధాన్యాలతో పట్టణం నుంచి రెండు కిలోమీటర్ల దూరంలో కొలువు దీరిన పోచమ్మతల్లి దేవత అమ్మవారి నూతన ఆలయం వరకు భారీ ఊరేగింపు నిర్వహించారు.పోచమ్మ నూతన ఆలయం వద్ద ఏర్పాట చేసిన ప్రత్యేక హోమ శిబిరం వద్ద పోచమ్మ ,కర్రెమ్మ ,కట్టమైసమ్మలకు ప్రత్యేకహోమం,పూజలు నిర్వహించారు.ఈ హోమంలో దాదాపుగా పది జంట దంపతులు కూర్చుని హోమం నిర్వహించారు.ఈ హోమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్‌బస్వ రాజ్‌గౌడ్ ఆయన సతీమణి సుజాతతో పాటు మరో తొమ్మిది జంట దంపతులు హోమం నిర్వహించారు.ఈ హోమంలో సత్తూర్ అశోక్ గౌడ్ ఆయన సతీమణి,గొడుగు వెంకటరాజు ఆయన సతీమణి, సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్ ఆయన సతీమణి,తూము శ్రీనివాస్‌రెడ్డి ఆయన సతీమణి,సుదర్శన్‌రెడ్డి ఆయన సతీమణి,కోమటి వెంకటేష్ ఆయన సతీమణి,శ్రీకాంత్ ఆయన సతీమణి,చీపుర్ల తిరుపతయ్య ఆయన సతీమణి హోమం నిర్వహించిన దంపతుల్లో ఉన్నారు.ఇదే విధంగా పట్టంలోని శ్రీఅంజనేయస్వామి ఆలయం వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజ,హోమంలో సత్తూర్ నారాయణగౌడ్ ఆయన సతీమణి సుకన్న దంపతులు, శ్రీమునిరంగస్వామి దేవాలయం వద్ద నిర్వ హించిన ప్రత్యేక పూజ,హోమంలో బోరింగ్ నర్సింహులు ఆయన సతీమణి అరుణ దంపతులతో పాటు మరికొంత మంది జంటలు హోమంలో కూర్చుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో నాయకులు సత్తూర్ సత్తయ్యగౌడ్,సత్తూర్ సురేష్‌గౌడ్, సత్తూర్ తిరుపతయ్యగౌడ్,వడ్ల బ్రహ్మయ్య,గడ్డం ఎల్లప్ప,గడ్డం రాములు, గడ్డం యాదయ్య,మండి ఆటో వెంకటయ్య పాల్గొన్నారు.

నవధాన్యాలు,మంగళహారతులతో మహిళల భారీ ఊరేగింపు...

గ్రామ దేవతల ఉత్సవాల్లో భాగంగా రెండో రోజైన శనివారం భూత్పూర్ పట్టణ మహిళలు పోచమ్మ అమ్మవారికి నవధాన్యాలు, మంగళహారతులతో భారీ ఊరేగింపు నిర్వహించారు.పట్టణానికి రెండు కిలోమీటర్ల మేర దూరంలో కొలువైన పోచమ్మతల్లికి మహిళ లు,బాలికలు నవధాన్యాలు,మంగళహారతులు,కలషాలతో భారీ ఊరేగింపుతో నీరాజనాలందించారు.మూడో రోజు ఆదివారం అమ్మ వార్ల విగ్రహాల ప్రతిష్ట, ధ్వజస్తంభారోహణలు, కోటమైసమ్మ, పోత రాజు విగ్రహాల ప్రతిష్టాపన తదితర ప్రత్యేక కార్యక్రమాలుంటాయి.

ఇచ్చిన ప్రతిమాటను నిలబెట్టుకున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీది

ఎమ్మెల్యే డా.కూచుకుల్ల రాజేష్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి

బిజినేపల్లి, డిసెంబరు7 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతిమాటను నిలబెట్టుకున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీదని ఎమ్మెల్యే డా. కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. బిజినపల్లి తండాలో శనివారం కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్లుగా తెలంగాణ కోల్పో యిన స్వేచ్ఛను పునరుద్ధరించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. భౌతికంగా పాలకులు తప్పు చేస్తే నిలదీసే స్వేచ్ఛ ప్రజలకు తమ ప్రభుత్వంలో ఉందన్నారు. ప్రతి నిర్ణయంలో ప్రజా సంక్షేమాన్ని చూస్తున్నామన్నారు. మెజార్టీ ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తు న్నామని,రంగుల మేడలు,అద్దాల గోడలు మాత్రమే అభివృద్ధి కాదని ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకురావడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయా ణాలను కల్పించినట్టు చెప్పారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపె ట్టిన ఆరోగ్యశ్రీ పథకంలో చికిత్సల పరిమితిని రూ.5లక్షల నుంచి 10లక్షలతో 1835రకాల చికిత్సలను అందిస్తున్నట్టు చెప్పారు. రూ.500కే వంట గ్యాస్ సిలిండర్ ఇవ్వాలనే నిర్ణయం అమలు చేస్తు న్నట్టు చెప్పారు. 200యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే వారికి ఉచిత విద్యుత్ అందిస్తున్నట్టు చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో నూతన గృహ నిర్మాణం చేపడుతు న్నామని చెప్పారు. ప్రతి నియోజక వర్గంలో 3500 ఇళ్ల చొప్పున ఒక్కొక్కరికి రూ5లక్షలను ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. తెలం గాణ ప్రజలు 2023 డిసెంబర్ 3ననిజమైన స్వేచ్ఛా స్వాతం త్ర్యాలు పొందారన్నారు. కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మిద్దె రాములు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ మలిశెట్టి వెంకటస్వామి మాజీ సర్పంచులు గంగనమోని తిరుపతయ్య, అమృత్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ వెంకటస్వామి, కత్తె ఈశ్వర్, హరీశ్వర్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి మస్కూరి బంగారయ్య ,గోవింద్ నాయక్, వాల్యా నాయక్, శ్రీనివాస్ గౌడ్ ఖలీల్ చంద్రగౌడ్ పాత్లపత్‌రాజు, పీరునాయక్, రాము పాల్గొన్నారు.

గిట్టుబాటు ధరను అందించే విధంగా చట్టం చేయాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ

సమావేశంలో మాట్లాడుతున్న జాన్ వెస్లీ

వీపనగండ్ల డిసెంబరు7 ప్రభాతవార్త: పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం రైతు పండించినటువంటి పంటకు కనీసం గిట్టుబాటు ధరను అందించే విధంగా చట్టం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శని వారం సిపిఎం పార్టీ వీపనగండ్ల మండల కమిటీ సమావేశం మండల కార్యాలయంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు రవి ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయ న జర్నలిస్టుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలో అధికారులు ఉన్న బిజెపి ప్రభుత్వం గత పదేళ్ల కాలంలో అనేక రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చిందని వ్యవసాయాన్ని సంక్షోభంలో పెట్టేందుకు కుట్రలు చేస్తుందని ఆరోపించారు. రైతు వ్యతిరేక విధానాలను తీపికొట్టేందుకు ఢిల్లీ రైతన్న ఉద్యమం జరిగిందని చెప్పారు. రైతులు చేసిన పోరాటానికి మోడీ దిగివచ్చి రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కానీ అవి అమలుకు నోచుకో వడం లేదని వాటిని అమలు జరపాలని ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు పోరాటం చేస్తుంటే వారిపై ప్రయోగించి ఉద్యమాన్ని అణచివేయాలని చూస్తుందని దీన్ని రైతాంగం చూస్తూ ఊరుకోరని ఆయన హెచ్చరిం చారు. రైతులు పండించినటువంటి పంటకు గిట్టుబాటు ధర లభించ డానికి చట్టం చేసేంతవరకు ఉద్యమం కొనసాగుతుందని ఆయన అన్నారు. కేంద్రం అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ రైతులకు వ్యతిరేకంగా కొన్ని చట్టాలను తీసుకురావడం జరిగిందని వాటిని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ పోరాటంలో ఇచ్చిన హామీలను మోడీ ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. ఆ పోరాటంలో రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలన్నారు. పోరాటంలో చనిపోయిన రైతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలన్నారు. రైతులకు రుణ విమోచ్చన చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి అన్నారు రైతులపై కారు నడిపి వారి మృతికి కారుకుడైన కేంద్ర మంత్రి కొడుకు పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలన్నారు. రైతులతో పాటు కౌలు రైతులను కూడా రైతు భరోసా ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. ధరణి భూ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండీ జబ్బార్,జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, మండల కార్యదర్శి బాల్ రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణయ్య, మహబూబ్బాషా, మురళి,రవి ప్రసాద్, మండల కమిటీ సభ్యులు సిహెచ్ వెంకటయ్య, ఆశన్న,ఈశ్వర్, ఖాజాహుస్సేన్, బాలగౌడు, విక్రృష్ణయ్య, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాల్లో రాణించాలి : ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ధన్వాడ, డిసెంబర్7 ప్రభాతవార్త: విద్యార్థులు మంచిగా చదువుకొని క్రీడాల్లోను రాణించాలని ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి అన్నారు. ధన్వాడ మండలం గున్ముక్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం క్రీడా పోటీలను ప్రారంభించారు. ఎమ్మెల్యే వాలీబాల్ ఆడి విద్యా ర్థులను ఉత్సహపరిచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావ శంలో ఎమ్మెల్యే మాట్లాడుతు క్రీడలు శారీర దృఢత్వానికి ఎంతో అవసరమన్నారు. చదువుతో ఎంత ముఖ్యమో క్రీడలు సైతం అంతే ముఖ్యమన్నారు. ప్రభుత్వాలు క్రీడలకు ఎంతో ఖర్చు చేస్తుందన్నా రు. విద్యార్థులు సద్వినియోగం చేసుకొని జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించాలన్నారు.అదేవిధంగా శ్రీశ్రీశ్రీ కడపరాయస్వామి దేవాలయం వరకు వేసిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. అంతకుముందు దేవాలయకమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కడప రాయ స్వామికి ప్రత్యేక పూజాలు నిర్వహించారు. నిర్వహకులు ఎమ్మెల్యేకు శాలువాతో మనంగా సన్మానించారు. కార్య క్రమంలో ఎంపిడిఒసాయిప్రకాష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వారాంతపు క్రీడలలో మానసిక ఉల్లాసం

వనపర్తి క్రైమ్ డిసెంబరు 7 ప్రభాతవార్త : వనపర్తి జిల్లా లోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో ప్రతీ వారం నిర్వహించే వీకెండ్ రిక్రియేషన్‌లో భాగంగా శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల పెద్దమందడిలో జరిగిన వారాంతపు క్రీడలలో వనపర్తి జిల్లా ఇంటర్ విద్యాధికారి ఎర్ర అంజయ్య పాల్గొని విద్యార్థులు, స్టాఫ్ తో కలసి టగ్ ఆఫ్ వార్, వాలీబాల్ ఆటలు ఆడారు. వీకెండ్ రిక్రియేషన్ వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందని, విద్యార్థుల మధ్య స్నేహ భావం పెరుగుతుందని, కలిసి కట్టుగా ఆడితే విజయం సాధించవచ్చునని విద్యార్థులను ఉద్దేశించి డీఐఈఓ అన్నారు. విద్యార్థులతో కలిసి ఆడడం ఆనందంగా ఉందని అన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి

జడ్చర్ల, డిసెంబరు7 ప్రభాతవార్త: రాజ్యాంగం కల్పించిన ప్రాథ మిక హక్కులను కాపాడుకోవడం లక్ష్యంగా ఈనెల 14న నిర్వహి స్తున్న సమూహ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ తెలుగు సత్తయ్య, సభ్యుల ఉదయమిత్ర (యాదగిరి), బూరుపల్లి కృష్ణ యాదవ్, భీమ్ రాజ్ జహంగీర్‌పాష, పిలుపునిచ్చారు.మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నీ క్రౌన్ ఫంక్షన్ హాల్ లో ఈనెల 14న నిర్వహిస్తున్న ప్రథమ మహాసభలకు సంబంధించిన పోస్టర్‌ను శనివారం స్థానిక అంబేద్కర్ కూడలిలోని మహాత్మ పూలే విగ్రహం వద్ద ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతలు ఉద్దేశించిన ప్రాథమిక హక్కులు మతతత్వశక్తుల చేతుల్లో పడి అంతరించిపోతున్నాయని, వాటిని తక్షణమే కాపాడుకోవాలని అన్నారు. సమూహ సభల్లో రెండు రాష్ట్రాల ప్రముఖ కవులు రచయితలు మేధావులు పాల్గొం టారని తెలియజేశారు. జిల్లా నలుమూలల నుండి ప్రజాస్వామ్య వాదులు పెద్దఎత్తున హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగంపేట్ శేఖర్, మల్లెబోయినపల్లి గోపాల్, యాదయ్య,బి వెంకటయ్య (పరిమళ్) పాల్గొన్నారు.

ప్రపంచ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలి

ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్‌రెడ్డి

రాజాపూర్ డిసెంబరు7 ప్రభాతవార్త: గ్రామీణ క్రీడలను క్రీడాకా రులను ప్రోత్సహించే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహి స్తున్న సీఎం కప్ 2024 గ్రామస్థాయి పోటీలను రంగారెడ్డి గూడ గ్రామంలో స్థానిక శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్‌రెడ్డి శనివారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలతోనే మాన సిక ఉల్లాసం స్నేహభావం పెంపొందుతుందని గ్రామస్థాయి క్రీడా కారుల ప్రతిభ కనబరిచి ప్రపంచస్థాయి క్రీడాకారులుగా చరిత్రలో నిలవాలని క్రీడకాలను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు బూట్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సునీత భర

పాలమూరుకు వరం నవోదయ విద్యాలయం

◆ ప్రధాని మోడీ, ఎంపీ డీకే అరుణమ్మకు ప్రత్యేక కృతజ్ఞతలు

◆ బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితి రెడ్డి

మహబూబ్‌గర్, డిసెంబర్ 7 ప్రభాతవార్త: నవోదయ విద్యాలయం మంజూరు కావడం ఉమ్మడి పాలమూరు జిల్లాకే వరం లాంటిదని బిజెపి మహిళా మోర్చా పాలమూరు శాఖ జిల్లా అధ్యక్షురాలు సాహితీ రెడ్డి తెలిపారు. శుక్రవారం కేంద్ర క్యాబినెట్ నిర్ణయాల్లో రాష్ట్రానికి 7 నవోదయ విద్యాలయాలను మంజూరు చేయడం అందులోపాలమూరు కూడా ఉండడం హర్షించదగ్గ విషయమని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు ఎంపీ డీకే అరుణమ్మ ఇచ్చిన హామీ మేరకునవోదయ విద్యాలయం మంజూరు చేయడంతో మహిళా మోర్చాతో పాటు పాలమూరు యువత హర్షం వ్యక్తం చేస్తుందన్నారు. 2016 తర్వాత ఉమ్మడి పాలమూరు నాలుగు జిల్లాలుగాఏర్పడడం, 2019లో నారాయణపేట జిల్లాతో ఐదు జిల్లాలుగా మారిందన్నారు. అయితే ఐదు జిల్లాలకు ఒకే నవోదయ విద్యాలయం ఉండడంతో విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఎంపీ అరుణమ్మ నవోదయ విద్యాలయం మంజూరు చేయాలని పట్టు పట్టడంతో మోడీ సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. బిజెపి మహిళా మోర్చా మహబూబ్నగర్ జిల్లా శాఖ తరపున ప్రధాని మోడీకి, పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అరుణమ్మ హామీఇవ్వడం అంటే మోడీగ్యారెంటీ ఇచ్చినట్లేఅని పేర్కొన్నారు. అరుణమ్మ ఏదైనా చెప్పింది అంటే కచ్చితంగా జరుగుతుందని, ఆమెహామీ ఇస్తేమోడీ గ్యారెంటీఇచ్చినట్లే అని మరోసారి స్పష్టం చేశారు.

మహిళా సాధికారతకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి

ముందుకు వస్తె ప్రభుత్వం తరఫున సహకారం అందిస్తామని చెప్పారు. క్లస్టర్ కోడినేటర్లు ప్రభుత్వ పథకాలపై మహిళలకు అవగాహన కల్పించి మహిళల ఆర్థిక సాధికారతకు దోహదఎ ్డలని సూచించారు.

ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే ప్రారంభం చేయాలి: జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే ప్రారంభం కావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే ప్రక్రియను పరిశీలించేందుకు వనపర్తి మండల పరిధిలోని రాజపేట గ్రామంలో పర్యటించారు. పంచాయతీ కార్యదర్శి సర్వే చేస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. ఆ తర్వాత కలెక్టర్ సొంతంగా యాప్ ద్వారా ఒక ఇంటిని సర్వే చేసి పరిశీలించారు. అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి చేకూర్చడమే దీని ముఖ్య ఉద్దేశమని కాబట్టి జాగ్రత్తగా వివరాల నమోదు చేయాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే వెంటనే ప్రారంభం కావాలని ఆదేశించారు. సర్వేలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూసుకోవాలని అన్నారు. సర్వేయర్లు ప్రతిరోజు నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఇళ్ల వద్దకు వెళ్ళినప్పుడు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఇంటి స్థల పత్రాలను సరిగ్గా పరిశీలించాలని చెప్పారు. రాబోయే 15 రోజుల్లో సర్వే పూర్తి కావాలని సూచించారు. జడ్పి సీఈఓ యాదయ్య, తాహశీల్దార్ రమేష్ రెడ్డి, ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

108 వాహనాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

వెల్దండ, డిసెంబరు 7 ప్రభాతవార్త: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన సంవత్స రకాలంలో అద్భుతమైన ఫలితాలను సాధిస్తుందని వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వావిళ్ళ సంజీవ్‌కుమార్ యాదవ్, మట్ట వెంకటయ్య గౌడ్‌లు అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రి ఆవరణలో మండలానికి నూత నంగా వచ్చిన 108 అంబులెన్స్‌ను టెంకాయలను కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి వైద్యానికి పెద్దపీట వేస్తున్నారని, పేద ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో తీసుకురావడానికి అన్ని విధాల కృషి చేస్తున్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్య మంత్రి హైదరాబాదులో 108 అంబులెన్స్‌లను మండలాలకు అందించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మండలానికి మంజూరైన 108 వాహనాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు క్యాసారపు వెంకటయ్య, భయ్య మల్లయ్య, ఎర్రశ్రీను ముదిరాజ్, పుల్లయ్య, హమీదు, రషీద్, నిరంజన్ గౌడ్, కిష్టాలు నాగేశ్వర్ గౌడు, తిరుపతిరెడ్డి, భరత్‌గౌడ్, పురుషోత్తంచారి, శివ, 108 సిబ్బంది టీ మల్లేష్. రవి, శ్రీనివాస్, హాథిరామ్, ఇమ్రాన్, అజయ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు

చేనేత కార్మికులకు సన్మానం

◆ చేనేత కార్మికులకు అన్ని విధాలుగా సహాయమందిస్తాం : వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి డిసెంబరు7 ప్రభాత వార్త: చేనేత కార్మికులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా శనివారం ఐ.డి.ఒసి. సమావేశ మందిరంలో చేనేత శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వస్త్ర ప్రదర్శన, చేనేత కార్మికుల సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో వెల్తూరు, అమరచింతలో చేనేత కార్మికులు పనిచేస్తున్నారని, వారు నేసిన దుప్పట్లు ఇతర రాష్ట్రాలకు సైతం రవాణాఅవుతాయని తెలియజేశారు. జిల్లాలో చేనేత రంగాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు. జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ చేనేత కార్మికులు ప్రస్తుతం సమాజంలో ఉన్న వ్యాపార పోటీని తట్టుకొని, నాణ్యమైన వస్త్రాలను తయారు చేయాలని, వారికి అవసరమైన సహకారం ప్రభుత్వం ద్వారా అందిస్తామని తెలిపారు. అనంతరం ప్రముఖ చేనేత కార్మికులను శాలువా, ప్రశంసా పత్రాలతో సన్మానం చేశారు. చేనేత రంగం పై పాఠశాలల్లో పెట్టిన వ్యాస రచన పోటీల్లో మొదటి ముగ్గురు విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం వస్త్ర ప్రదర్శనను సందర్శించారు. కార్యక్రమంలో జిల్లా చేనేత శాఖ అధికారి గోవిందయ్య, మున్సిపల్ చైర్మన్ పి. మహేష్, కౌన్సిలర్ నక్క రాములు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి 50 వేల విరాళం

వెల్దండ, డిసెంబరు 7 ప్రభాతవార్త: వెల్దండ మండల కేంద్రంలోని అతి పురాతనమైన శివుని గుట్ట శివాలయం అభివృద్ధి పనుల గాను కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వావిళ్ళ ఉమా మనిలా సంజీవ్ యాదవ్ రూ.50వేల రూపాయల విరాళాన్ని సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్‌తో కలిసి నిర్వాహకులకు అందించారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామనన్నారు. కార్యక్రమం లో తిరుపతిరెడ్డి, మసిగుండ్ల వెంకటేష్, ఉప్పల సంతోష్, శేఖర్, గుద్దటి కిష్టాలుతో పాటు తదితరులు ఉన్నారు.

గ్రామ స్వరాజ్యం ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యం

◆ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 7 ప్రభాతవార్త: గ్రామ స్వరాజ్యం ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యేయెన్నం శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం మహబూబ్ నగర్ మండలంలోని ఓబులాయిపల్లి తాండలో నూతన పంచాయతీ భవనానికి ఆయన భూమి పూజ చేసి మాట్లాడుతూ అందరూ ఆత్మగౌరవంగా బ్రతకాలన్నదే ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పంచాయతీ భవనాలు నిర్మించడం లో విఫలమైందని విమర్శించారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని గ్రహించిన ప్రజా ప్రభుత్వం ప్రతి గ్రామంలో పంచాయతీ భవనాలు నిర్మించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి , డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, రాంచంద్రయ్య, ధర్మపూర్ నర్సింహారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, మల్లు అనిల్ రెడ్డి, వి రఘునాయక్, కె. చందర్ నాయక్, వి రవీందర్ నాయక్, ఆర్ లక్ష్మణ్ నాయక్ , వీ గోపాల్ నాయక్, గోపాల్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

యువత చదువుతోపాటు రాజకీయంలో రాణించాలి

◆ నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి ◆ యువజన కాంగ్రెస్ విజయోత్సవ బైక్ ర్యాలీని ప్రారంభించిన ఎంపీ

గద్వాల డిసెంబరు 7 ప్రభాతవార్త : యువకులు విద్యతో పాటు, రాజకీయాలలో రాణించాలని దిశ కమిటీ చైర్మన్, ఎంపీ మల్లు రవి పిలుపునిచ్చారు. నేషనల్ యువజన కాంగ్రెస్ ఎన్నికల భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగినటువంటి ఎన్నికలలో జోగులాంబ గద్వాల జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఆర్ తిరుమలేష్ ఇతర కార్యవర్గ సభ్యుల విజయోత్సరాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి జడ్పీ మాజీ చైర్పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల్ నియోజకవర్గ ఇన్చార్జ్ సరితమ్మ, డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సీనియర్ కౌన్సిలర్ గంజిపేట్ శంకర్ జమ్మిచేడు వద్ద బైక్ ర్యాలీ జెండా ఊపి ప్రారంభించారు. అక్కడ నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ గద్వాల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా లోని మహనీయుడి విగ్రహానికి పూలమాలలు వేసి, కృష్ణవేణి చౌక్ పాత బస్టాండ్ లోని రాజీవ్ గాంధీ, ఇందిరాగాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అక్కడి నుంచి ప్యారడైజ్ ఫంక్షన్‌హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో కాంగ్రెస్ పార్టీయువజన నాయకులు, సీనియర్‌నాయకులు నూతనంగా ఎన్నికైన రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సుకన్య జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్ జనరల్ సెక్రెటరీ కేఏంఎస్ ఏసన్న, శ్రీకాంత్, గద్వాల తాలూకా ప్రధాన కార్యదర్శి ధరూర్ రవి, అజయ్, తాలూకా ఉపాధ్యక్షులుమాచర్ల లక్ష్మణ్, రహీం జాబ్రే, వంశీ కుమార్, అలంపూర్ తాలూకా వైస్ ప్రెసిడెంట్ గణేష్, ఇటిక్యాల మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు సంకటి రాజేష్, వినయ్, ఉండవల్లి అధ్యక్షుడు మధు, మనపాడు అధ్యక్ష ఉపాధ్యక్షులు శేఖర్, పురుషోత్తం, వడ్డేపల్లి ఉపాధ్యక్షులు మహేష్ అలంపూర్ ఉపాధ్యక్షులు ప్రకాష్, ధరూర్ మండల అధ్యక్షుడు సమీర్ కేటిదొడ్డి మండల ఉపాధ్యక్షులు భీమేష్, జంబయ్య గట్టు మండలం అంబేద్కర్, భాస్కర్, మల్లకల్ మండలం జగదీష్, వినోద్, రవి లను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ యువత విద్యతోపాటు రాజకీయ అవగాహన సేవా దృక్పథం కలిగి ఉండాలని సూచించారు

విజయోత్సవంలో యువజన కాంగ్రెస్ నాయకులు

ఎంపీ మల్లు రవికి స్వాగతం పలుకుతున్న మాజీ చైర్మన్ సరిత

.యువజన కాంగ్రెస్ నాయకులు పార్టీకి పట్టుకోమాల పని చేయాలని ప్రతిపక్ష రాజకీయ పార్టీలు అభివృద్ధి చూసి మింగుడు పడక అసత్య ప్రచారాలు చేయడం మొదలు పెట్టాయని వారికి అనుగుణంగా యువజన కాంగ్రెస్ నూతన కార్యవర్గం గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల అభివృద్ధి పట్ల ప్రజల్లోకి తీసుకుపోవాలని ఆదేశించారు. నూతన అధ్యక్షుడు తిరుమలేష్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి అధ్యక్ష పదవి అవకాశం కల్పించిన జడ్పీ మాజీ చైర్పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్చార్జ్ సరిత తిరుపతయ్య, అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్ ప్రోత్సాహంతో వచ్చినఈఅవకాశాన్ని ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా బాధ్యతలు నిర్వహిస్తానని, ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తీసుకపోవడంతో పాటు యువత ్రానికి మేలు జరిగే విధంగా కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానన్నారు.. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మహ్మద్ ఇసాక్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లత్తిపురం వెంకటరామిరెడ్డి, మధుసూదన్ బాబు, అమరావాయి కృష్ణారెడ్డి, డిటిడిసి నర్సింహులు, రాష్ట్ర యువ నాయకులు కేఎంఎస్ శ్రవణ్ కుమార్, భాస్కర్ యాదవ్, అల్వాల్ రాజశేఖర్ రెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, బిజ్వారం శ్రీనివాస్ రెడ్డి, పెదొడ్డి రామకృష్ణ, డిఆర్.శ్రీధర్, పాతపాలెం ఆనంద్ గౌడ్, జమ్మిచేడు సురేష్, కుర్వ శ్రీనివాసులు, మహేష్, నాగరాజు, జమ్మిచేడు ఆనంద్, మాజీ తాలూకా అధ్యక్షులు దినేష్, ఇమాన్యుల్, తిమోతి, కొటేష్, సద్దనోంపల్లి గోపాల్, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, పుడుర్ ఈశ్వర్, రాంచంద్రారెడ్డి, చిన్నపాడుఆంజనేయులు, చింతరేవుల సురేష్, గుడ్డెందొడ్డి నర్సింహులు, జంగిలప్ప ఆ గ్రామాల, మండల తాలూకా జిల్లాయువజనకాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

గిరిజన బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

◆ నిర్దేశించుకున్న లక్ష్యం చేరే దిశగా చదవాలి

◆ నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

విద్యార్థినులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

కల్వకుర్తి, డిసెంబరు 7 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని గిరిజన బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్‌కూరగాయలు, వంటసరుకులను, బియ్యాన్ని, పరిశీలించారు. తాజాగా ఉన్న కూరగాయలను వంటకు ఉపయోగించాలని, పాడైన వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ వంటలో వాడోద్దని సూచించారు. బియ్యాన్ని తీసుకునే ముందు పరిశీలించిన తర్వాతే తీసుకోవాలని తెలియజేశారు. డ్రైనేజీ సమస్యను వివరించగా, త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని వార్డెన్‌కి సూచించారు. అనంతరం విద్యార్థులతో తరగతి గదిలో మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నరా అని అడిగి తెలుసుకున్నారు. మంచిగా చదివి లక్ష్యాలను చేరుకోవాలని, పాఠశాలకు తల్లిదండ్రులకు జిల్లాకు మంచి పేరు తీసుకొని రావాలని సూచించారు. కలెక్టర్ వెంట కల్వకుర్తి తహసిల్దార్ ఇబ్రహీం, గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ పార్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో క్షయ వ్యాధిని నిర్మూలించాలి : జిల్లా కలెక్టర్

వాహనాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబరు 7 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లాను క్షయ వ్యాధిగ్రస్తులు లేకుండా చేయాలనే ఉద్దేశంతో వందరోజుల కార్యాచరణపై శిక్షణ శిబిరంఏర్పాటు చేయగా జిల్లాకలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా 2025 సంవత్సరం వరకు నాగర్ కర్నూల్ జిల్లాలో క్షయవ్యాధిగ్రస్తుల లేని జిల్లాగా చేయాలన్న ఉద్దేశంతో డిసెంబర్ 9 నుండి మార్చి 17 వరకు 100 రోజులు ప్రతి గ్రామంలో ప్రత్యేక క్యాంపులో నిర్వహిస్తున్ననట్లు నిక్షయ్ శిబిర్ కార్యక్రమంలో తెలంగాణ నుండి ఎంపికైన తొమ్మిది జిల్లాలలో నాగర్ కర్నూల్ కూడా ఉందని, జిల్లాలోని ప్రజలు 60సంవత్సరాలు దాటిన ప్రతి వ్యక్తి, మధుమేహ వ్యాధిగ్రస్తులు పొగ, ఆల్కహాల్ తాగే వ్యక్తులు, క్షయ వ్యాధి కలిగి ఉన్న కుటుంబాలు, గత ఐదు సంవత్సరాల నుండి క్షయ వ్యాధి చికిత్స తీసుకుంటున్న కుటుంబ సభ్యులను, హెచ్ఐవి వ్యాధిగ్రస్తులను క్యాన్సర్‌వ్యాధిగ్రస్తులకు, జిల్లాకు కేటాయించబడిన మూడు సంచార వైద్య వాహనాలలో క్షయ వ్యాధి స్క్రీనింగ్ పరీక్షలు ఎక్స్‌రే ,తెమడ పరీక్షలు చేయనున్నట్లు తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా 254431 మందిని పరీక్షించనున్నట్లు తెలియజేశారు. ఈ రోజు ఏ గ్రామంలో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తారో ముందుగానే తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లాకు కేటాయించబడిన సంచార వైద్య వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ స్వరాజ్యలక్ష్మి, డిప్యూటీ డిఎంహెచ్వోలు తారా సింగ్ వెంకట దాస్ భీమా నాయక్, టీవీ ప్రోగ్రామ్ ఆఫీసర్ రాజశేఖర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు పర్యవేక్షణ సిబ్బంది, లీలిబీశి లు, ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబరు7 ప్రభాతవార్త: ప్రతి నెల ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు గుర్తింపు పొందినవివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మరియు అధికారులతో కలిసి ఈవీఎంలను భద్రపరచిన గోడౌన్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు. శనివారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ సమీపంలో గల ఈవియం గోదాంలో ఉన్న ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్ దగ్గర పూర్తి భద్రత, పోలీస్ బందోబస్తు వీటన్నింటిని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ పరిశీలించారు. చుట్టూ పరిసరా లను పరిశీలించి అక్కడున్న సిబ్బందికి తగు సూచనలు చేశారు. త్రాగు నీరు మౌళిక వసతులు ఏర్పాటు చేయాలని సిబ్బందికి ఆదేశించారు. రిజిస్టర్‌లను తనిఖి చేసి రిజిస్టర్‌లో సంతకాలు చేశారు. కలెక్టర్ వెంట డిప్యూటీ డిఆ అరుణ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రవికుమార్, ఎలక్షన్ డి టీ రఘు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు శ్రీనివాసులు, హుస్సేన్, బాలకృష్ణ ,వెంకటయ్య, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

ప్రతి మహిళా ఇందిరమ్మను ఆదర్శంగా తీసుకోవాలి

◆ దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

మహిళా సంఘాలకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

కొత్తకోట డిసెంబరు 7 ప్రభాతవార్త: మహిళా సంఘాలలో సభ్యులుగ ఉన్న ప్రతి మహిళా ఇందిరమ్మను ఆదర్శంగా తీసుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి ఈవెంట్ కార్యక్రమ ప్రారంభోత్సవానికి అయన ముఖ్యతితులుగా హాజరయ్యారు. అదేవిధంగా 38 స్వయం సహాయక సంఘాలకు 4కోట్ల 37 లక్షల రూపాయల చెక్కును మహిళా సంఘాలకు అందజేశారు. అలాగే 2గ్రామ సంఘాలకు శ్రీనిధి ద్వారా నాటు కోళ్ల పెంపకం కోసం 6లక్షల 16 వేల రూపాయల చెక్కును, అదేవిదంగా శ్రీనిధి రుణ భీమా ద్వారా చనిపోయిన 4 గురు మహిళలకు ఒక్కొక్కరికి 48 వేల చొప్పున 4 గురుకి చెక్కును అందజేశారు. అలాగే పాఠశాల యూనిఫామ్ సర్వీస్ చార్జెస్ 1లక్ష 68 వేల 700 రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పని చేస్తుందని సూచించారు. అందుకే ప్రభుత్వంలో మహిళలను భాగస్వామ్యం చేస్తుందని అన్నారు. ఐకేపీ సెంటర్ల ద్వారా మహిళలు ముందుండి వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వ్యాపారం చేస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. వచ్చే ఏడాది నుండి సింగిల్ విండో సొసైటీ ద్వారా ఉన్న కొనుగోలు కేంద్రాలను తీసేసి మహిళల సంఘాలకు అందిస్తామని చెప్పారు. 10 సంవత్సరాలలో 50 వేల ఉద్యోగాలు ఇస్తే మా ప్రభుత్వం 10 నెలలలో నిరుద్యోగులకు 56 వేల ఉద్యోగాలు అందించమని పేర్కొన్నారు. ఈవెంట్ కార్యక్రమం మహిళలను భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశ్యం తో ఈ కార్యక్రమం నిర్వహిస్తుందని దీనిని ప్రతి ఒక్కరు విజయవంతం చేసేందుకు కృషి చేయాలనీ పేర్కొన్నారు. జిల్లాలో 14 మండలాలు ఉండగా కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామం ఎంపిక కావడం గొప్పవిషయమన్నారు. ఈవెంట్ ప్రోగ్రాం ద్వారా మహిళలు మరింతఆర్థికంగా ఎదగాలని అందుకు ప్రతినాయకుడు వారిని గుర్తించి చిన్నచిన్న కార్యక్రమాలను అప్పగించాలని పిలుపునిచ్చారు. పాలమూరు అభివృద్ధికి 20 వేల కోట్లు కేటాయిస్తా అని ముఖ్యమంత్రి చెప్పిండు ఆ దిశగాప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. మహిళలలు ఆర్థికంగా ఎదగాలే అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహిళలకు పెద్దపీట వేస్తున్నాడని గుర్తు చేశారు. అదేవిదంగా రైతులకు ఇచ్చిన హామీల్లో బోనస్ 500 ఇస్తామన్నం ఇస్తున్నాం అని అన్నారు. ధాన్యం అమ్మిన డబ్బులు, అలాగే బోనస్ డబ్బులు రైతుల ఖాతాలో జమ అవుతున్నాయని రైతులు సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, సీడీసీ చైర్మన్ గొల్లబాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బిచుపల్లియాదవ్, ఎపియం రాజశేఖర్, మాజీ జడ్పీటీసీ రావుల జితేందర్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల కర్ణాకర్‌రెడ్డి, గ్రామ అధ్యక్షులు పగ్గాల రాములు, మాజీ ఉప సర్పంచ్ గోకరయ్య, యూత్ అధ్యక్షులు శివ యాదవ్, కృష్ణయ్య, రామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు బ్యాంకులు రుణాలివ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

మధ్యాహ్న భోజనం, పాఠశాలలో మరుగుదొడ్లు, త్రాగునీరు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఫుడ్ పాయిజన్ జరగకుండా అధికారులు ఎప్పటికప్పుడు వసతి గృహాలలో తనిఖీలు నిర్వహించాలన్నారు. మిషన్ భగీరథ నీటిని అన్ని పాఠశాలకు అందించాలని అన్నారు. ప్రభుత్వ పథకాలన్నీ ప్రజలకు అందే విధంగా అధికారులు విశేష కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మినారాయణ, నర్సింగరావు, డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కేశవులు, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సరిత, జిల్లా వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, బ్యాంకర్లు, కౌన్సిలర్లు దిశ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన

అమరచింత డిసెంబరు 7 ప్రభాతవార్త : ప్రజా పాలనలో ఇల్లు లేని పేదలు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను శనివారం అమరచింత మండలంలోని నాగల్‌కడుమూరు గ్రామంలో తాహశీల్దార్ రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపిక ప్రభుత్వం యాప్ అమలు చేసిందని ఇందిరమ్మ ఇండ